నేటి దినపత్రిక
సూర్య
శనివారం 14 అక్టోబర్ 2023 పేజీలు 12
గుంటూరు పల్నాడు

## చంద్రబాబు అరెస్టుతో..సానుభూతి పవనాలు

# వీస్తున్నాయా..!!

మారుతోంది

ప్రజల మైండ్‌సెట్ మారుతోంది. వైసిపి భావజాలంలో ఉన్న తటస్థ ఓటర్ల మైండ్ చేంజ్ అవుతోందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. 74 ఏళ్ళ వయస్సులో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కే చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు వెళ్ళిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకీ సానుబూతి పవనాలు వీస్తున్నాయి. 40 ఏళ్ళ సుధీర్ఘ రాజకీయ ప్రస్తానంలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా, మరో 14 ఏళ్ళు ప్రతిపక్షనేతగా చేసిన చంద్రబాబును కక్ష పూరితంగా అకమ్ర కేసులు పెట్టి జైలుకు పంపించారన్న ప్రచారాన్ని టిడిపి ప్రజల్లోకి విసృతంగా తీసుకెళ్ళడంతో టిడిపిపై ప్రజల్లో సానుభూతి వ్యక్తమవుతోంది. ఈనేపథ్యంలో సార్వత్రిక ఎన్నికలు మార్చి,ఏప్రిల్ మాసంలో ఉండవచ్చున్న మఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యలపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తన మిత్రపక్షమైన జనసేనతో సమీక్షలు చేస్తోంది.ఈ క్రమంలో పల్నాడు జిల్లాలో జనసేనకు నర్సరావుపేట నియోజకవర్గాన్ని కేటాయించే అవకాశం ఉంది. అంతే కాకుండా ఒక వేళ బీజేపి పొత్తు కూడా ఉంటే నర్సరావుపేట పార్లమెంట్‌కు దగ్గుపాటి పురందరేశ్వరీ పోటీలోకి దిగాలన్న భావనలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. నేపథ్యంలో టిడిపి టిడిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తన మిత్రపక్షమైన జనసేనతో సమీక్షలు చేస్తోంది.ఈ క్రమంలో పల్నాడు జిల్లాలో జనసేనకు నర్సరావుపేట నియోజకవర్గాన్ని కేటాయించే అవకాశం ఉంది. అంతే కాకుండా ఒక వేళ బీజేపి పొత్తు కూడా ఉంటే నర్సరావుపేట పార్లమెంట్‌కు దగ్గుపాటి పురందరేశ్వరీ పోటీలోకి దిగాలన్న భావనలో ఉన్నట్లు సమాచారం అందుతోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా



- నెల రోజులుగా అందోళనలు..నిరసన దీక్షలు
- 74 ఏళ్ళ వ్యక్తిని జైలుకు పంపిస్తారా..అన్న సానుభూతి
- ఏపి స్కిల్ కేసులో లోకేష్‌కు ఊరటతో కేడర్‌లో ఉత్సాహం
- ఎన్నికలపై జగన్ వ్యాఖ్యల నేపథ్యంలో టిడిపి సన్నాహాలు
- జిల్లాల వారీగా జనసేన నేతలతో కలిసి సమీక్షలు
- పల్నాడులో జనసేనకు నర్సరావుపేట సెగ్మెంటు ఇచ్చే అవకాశం
- పోత్తు ఉంటే నర్సరావుపేట పార్లీమెంట్ సీటుపై పురందరేశ్వరీ చూపు

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జిల్లా రాజకీయం మారిపోతోంది.టిడిపికి సానుబూతి పవనాలు వీస్తున్నాయి.రాజధాని జిల్లాను పరిగనణలోకి తీసుకుంటే చంద్రబాబు సామాజిక వర్గంలో ఒక విధమైన కసి కన్పిస్తోంది. ఇప్పటికే రాజధాని మార్పు నేపథ్యంలో వైసిపి చరిస్మా తగ్గడమేకాకుండా టిడిపి బలాన్ని కూడ గట్టుకుంది. అనేక కార్యక్రమాలతో ఉమ్మడి గుంటూరు జిల్లాను కైవశం చేసుకోవాలని భావిస్తున్న టిడిపి అందుకు అనుగుణంగా పల్నాడు జిల్లానుంచే వ్యూహాలను సిద్ధం చేస్తుంది. టిడిపి సీనియర్ నేతలు జిల్లా అధ్యక్షుడు జివీ ఆంజనేయులు, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, సత్తెనప్లి ఇన్‌చార్జి కన్నా లక్ష్మినారాయణ చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిచఅయోజక వర్గాలలో విసృతంగా పర్యటిస్తూ, ఆందోళన కార్యక్రమాలు,రిలే దీక్షలు చేపడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్న భావనను ప్రజల్లో కలిగించడంలో సక్సెస్ అయ్యారు. ప్రతిరోజు సామాజిక వర్గాల వారీగా రిలే దీక్షలో కూర్చుండ పెడుతోన్న టిడిపి నేతలు అందుకు అనుగుణంగా వైసిపి చేస్తున్న చర్యలను వారికి వివరిస్తున్నారు. అదే విధంగా గ్రామాలనుంచి శిబిరాలకు తరలి వచ్చిన వారికి చంద్రబాబు అరెస్టు వ్యవహారాన్ని చెపుతూ 74 ఏళ్ళ వసస్సులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని , జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని వారిలో సానుబూతి వ్యక్తమయ్యే విధంగా ప్రచారం చేయడంలో సక్సెస్ అయ్యారు.ఇదిలావుండగా, చంద్రబాబు తనయుడు నారా లోకేస్‌పై కూడా అనేక అక్రమ కేసులు పెట్టి జగన్ ప్రభుత్వం వేధిస్తుందని చెప్పుకొస్తున్నారు. అకమ్ర కేసుల మిగతా 3వ పేజీలో





## తాడేపల్లిలో ఉద్రిక్తత

### సీఎం జగన్ ఇంటికి వెళ్లేందుకు తెదేపా నేతల యత్నం..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజమహేంద్రవరం జైలు ఉన్న తెదేపా అధినేత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశమయ్యారు. చంద్రబాబు వద్దకు ఆయన వ్యక్తిగత వైద్యుల బృందాన్ని పంపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి చంద్రబాబును తరలించాలన్నారు. ఆరోగ్య క్రమశిక్షణ పాటించడం వల్లే 73 ఏళ్లున్నా.. 20 ఏళ్ల యువకుడిలా చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. జైలులో చంద్రబాబు ఒకేసారి ఐదు కేజీల బరువు తగ్గారన్న నేతలు.. బరువు తగ్గితే శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం పడుతుందని డాక్టర్లు చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లాలని తెలుగుదేశం నేతలు నిర్ణయించారు. చంద్రబాబును రక్షించుకోవడం కోసం సీఎం జగన్ ఇంటికెళ్లి వినతిపత్రం ఇస్తామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, బుద్దా వెంకన్న, వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, కళా వెంకట్రావ్, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తెలిపారు.

**తాడేపల్లిలో ఉద్రిక్తత..**

ఈ క్రమంలో తెదేపా నేతలు జగన్ నివాసానికి బయలు దేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసం సమీపంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై జగన్‌కు వినతిపత్రం ఇవ్వాలని తెదేపా నేతలు సీఎం నివాసం వద్దకు వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.



## ప్రస్తుతం రాజకీయాల్ని చూస్తుంటే

# జుగుప్స కలుగుతోంది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రస్తుతం రాజకీయాల్ని చూస్తుంటే జుగుప్స కలుగుతోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గుంటూరులో జరిగిన డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సదాశివరావు జీవిత విశేషాలపై రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు కాసరనేని వైద్య, కళా, రాజకీయ రంగాలకు చేసిన సేవల్ని కొనియాడారు. 'ప్రజా వైద్యునిగా, కళా ప్రియునిగా కాసరనేని ఎంతో సేవ చేశారు. పరోపకారం కోసం జీవితాంతం కట్టుబడ్డారు. లక్షల మంది గుండెల్లో ఆయన నిలిచిపోయారు. అరుదైన రాజకీయ నాయకుల్లో ఆయన ఒకరు. నీతి, నిజాయతీ, చిత్తశుద్ధితో పనిచేసేవారు రాజకీయాల్లో ఉంటే దేశం బాగుపడుతుంది. దుదదృష్టవశాత్తు ప్రస్తుత రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకులు తగ్గారు. స్థాయికి తగ్గట్లుగా నాయకులు మాట్లాడట్లేదు. తప్పుడు భాష మాట్లాడేవారిని ఎన్నికల్లో ఓడించడమే సరైన మందు. ప్రజలు ఆలోచించి మంచి వ్యక్తులను గెలిపించుకోవాలి. చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. సేవా భావం ఉన్నవారు వైద్యవృత్తిలో ఉండాలి. కొందరు అనవసరంగా లేనిపోని వైద్య పరీక్షలు రాసి రోగి జేబులు ఖాళీ చేస్తున్నారు. పేద రోగుల వద్ద డబ్బులు తీసుకోకుండా మిగతా 3వ పేజీలో

## వీవీప్యాట్లను సిద్ధం చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఆదేశం

**గుంటూరు, మేజర్ న్యూస్**

ఎన్నికలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను సిద్ధం చేసేందుకు ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించే బెల్ ఇంజనీర్లకు సహాయంగా నియమించిన ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్




రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ఈవీఎంలు, వీవీప్యాట్ లకు ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్సీ)కి విధులు కేటాయించిన ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని ఈవీఎంలు, వీవీప్యాట్ లకు అక్టోబరు 16వ తేదీ నుంచి రెవెన్యూ కళ్యాణ మండపంలో బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఇంజనీర్లు ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో మిగతా 3వ పేజీలో

## మండలంలోని మండలస్థాయి సమావేశం



నకరికల్లు, మేజర్‌న్యూస్: మండలంలోని MPDO కార్యాలయం నందు మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి k. దేవదాసు మాట్లాడుతూ రైతు భరోసా పిఎం కిసాన్ కి సంబంధించి నూతనంగా పట్టాదారు పాసు బుక్కులు పొందిన రైతులు, ROFR ఆర్‌ఓఎఫ్ ఆర్ రైతులు, కౌలు రైతులు 15వ తారీకు వరకు రైతు భరోసా సిబ్బందిని సంప్రదించి అర్జీలు పెట్టుకోగలరని రైతులకు తెలియజేశారు. త్వరలో నకరికల్లు మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రత్యామ్నాయ పంటల పథకం ద్వారా 40% రాయితీపై శనగ పంట విత్తనాలను రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరంలో పూజలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటికి రావాలని కోరుకుంటూ సత్తెనపల్లి పట్టణంలోని "శ్రీరామ మందిరంలో" శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, పల్లపాటి పెద్దిరాజు, డాక్టర్ వడ్డంపూడి పవన్ కుమార్, రాఘవ యాదవ్, వక్కంటి అజయ్, శ్రీను, కార్తీక్, ఎల్ రవి, బండారు నాగరాజు, సీతయ్య, యక్కల సుబ్బారావు, నోముల వెంకటరమణ, వెంకట్రావు, గుత్తా రామారావు, మారెళ్ళ స్వామి, మారెళ్ళ మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలకు ఐర్లాండ్ దేశస్తుల వితరణ



రెంటచింతల, మేజర్‌న్యూస్: స్థానిక ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలను ముగ్గురు ఐర్లాండ్ దేశస్తుల బృందం శుక్రవారం సందర్శించింది.బృంద సభ్యులు సీమస్ మెలాహ్,డా.బెట్రీ మెలాహ్, జాన్ మెక్లెన్ ,పాఠశాల డైరెక్టర్ గొంటు సుమంత్ రెడ్డి, అధ్యాపక బృందం సాదరంగా ఆహ్వానించారు. పాఠశాలలో జరుగుతున్న బోధనను వారు పరిశీలించిన అనంతరం శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాల్లో విద్యార్థులు మెరుగైన నైపుణ్యం సాధించేందుకు అవసరమైన సైన్స్ లాబొరేటరీకి సంబంధించి సుమారు రూ.2 లక్షల విలువైన సామాగ్రిని యాజమాన్యానికి వితరణ చేశారు.పాఠశాల పురోగతికి సహాయ సహకారాలు అందించిన ఐర్లాండ్ బృందానికి ఈ సందర్భంగా ఆల్ఫోన్స్ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూజల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం జనసేనతోనే సాధ్యం: బొర్రా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాలు అభివృద్ధి సాధించాలన్నా, బిసిలకు రాజ్యాధికారం రావాలన్నా జనసేనతోనే సాధ్యమని నియోజకవర్గ జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు అన్నారు.జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధూళిపాళ్ల గ్రామ పార్టీ కార్యాలయ ఆవరణలో బిసి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా అప్పారావు మాట్లాడుతూ.. బిసి హక్కులు,అధికారం లో వాటా, నామినేటెడ్ పదవుల్లో స్థానం వంటి వాటిల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈసైకో ముఖ్యమంత్రి నుండి రాష్ట్రాన్ని కాపాడటానికి పవన్ కళ్యాణ్ స్వచ్ఛందంగా తెలుగుదేశానికి మద్దతు తెలియజేశాడని వివరించారు. రాజకీయాల్లో టిడిపి అనుభవం, జనసైనికుల పోరాటంతో అధికారాన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మి శెట్టి సాంబశివ రావు, కృష్ణ పెన్నా మహిళ రీజనల్ కోఆర్డినేటర్ పార్వతీ నాయుడు, ముప్పన వెంకటేశ్వరరావు, యానాం మురళి గౌడ్, యడవల్లి కొండలు గౌడ్,నల్లబోతుల గాలయ్య వాల్మీకి, మునగాల శ్రీని ముది రాజ్, గన్నమనేని శ్రీనివాసరావు, బత్తుల శివ, కామినేని బాల కృష్ణ, కుమ్మరి ఏడుకొండలు, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, సత్తెనపల్లి పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నర్సయ్య, నకరికల్లు మండల అధ్యక్షుడు తాడువాయి లక్ష్మి, చిలకా పూర్ణ ఆర్కెనా గూర్ తదితర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఈనెల 16న జాబ్ మేళా




నరసరావుపేట, మేజర్‌న్యూస్: స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జాబ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ఈనెల 16న పల్నాడు జిల్లా కలెక్టరేట్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్ నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా నవోదయంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం పరిసర ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, హెటిరో ,యూనిటీ మోటార్ సర్వీసెస్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్య, నైపుణ్యతను బట్టి పదివేల నుండి ఇరవై ఐదు వేల రూపాయల వరకు వేతనం పొందవచ్చని అన్నారు టెన్త్,ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లమో, ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసుగల నిరుద్యోగ యువతి, యువకులు వారి బయోడేటాను, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ ,జిరాక్స్ లతో నేరుగా ఉదయం తొమ్మిది గంటలకు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని సూచించారు, www.apssdc.in అనే వెబ్సైట్ నందు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు, మరిన్ని వివరాలకు 9160200652 నెంబర్ కు సంప్రదించాలని కోరారు, ఇంటర్వ్యూ రోజు (ఇంటర్వ్యూ సమయంకి ముందు)కూడా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

# పల్నాడులో పర్యటిస్తానన్న నాదెండ్ల



పిడుగురాళ్ల రూరల్ మెజర్‌న్యూస్: జనసేనలో ఐదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నాదెండ్ల మనోహర్ కి మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలో జనసేన చేబడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు.నియోజవర్గ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యలపై మనోహర్ పలు సూచనలు చేశారు.జనసేన–టిడిపి పొత్తు నేపధ్యంలో ఇరుపార్టీ నేతలతో సమన్వయం చేసుకునే విధంగా,ఉమ్మడి కార్యాచరణ కోసం నియోజవర్గంలో త్వరలో కమిటీ ఏర్పాటు చేస్తామని,తద్వారా నియోజవర్గంలో పార్టీని పూర్తి స్థాయిలో ముందుకు నడిపించాలని రమేష్ కు సూచించారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు.త్వరలోనే గురజాల,మాచర్లలో పర్యటిస్తానన్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని,రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ హర్షిస్తున్నారని,త్వరలో జరగబోయే నియోజకవర్గ సమన్వయ కమిటీకి ప్రతి ఒక్కరూ సహకరించి,ఈ రాక్షస పాలను అంతమొందించాలన్నారు.

# 29న దూదేకుల సింహగర్జనను జయప్రదం చేయాలి



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 29న తలపెట్టిన దూదేకుల సింహగర్జనను జయప్రదం చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసిం సైదా ఓ ప్రకటనలో తెలిపారు. పట్నంలోని కట్లాడిటి సెంటర్ వద్ద నూర్ భాషా సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ షేక్ వలి, రాష్ట్ర యూత్ సెక్రెటరీ షేక్ సుభాని హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న గుంటూరు పట్టణంలోని పొన్నూరు రోడ్ లో గల ఆంధ్ర ముస్లిం కళాశాలలో దూదేకుల సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం లోని నూరు భాష సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరినారు. రాజకీయ పార్టీలు చట్టసభలలో నూరు బాషాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారంలో కూడా అధికారంలో నూరు భాషాలను భాగస్వాములు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అంజా సాహెబ్, రాజుపాలెం మండల కార్యక్షులు దూదేకుల కాసిం సైదులు, దాచేపల్లి మండల అధ్యక్షులు వసీం, మాచవరం మండల అధ్యక్షులు షేక్ బాజీ, శ్రీనుబాషా, రాజావలి, ఎస్పి టైలర్, జానీ, శ్రీను, సైదా వలి, కాసిం, హుస్సేన్, సయ్యద్ జాన్, సైదా పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దాచేపల్లి, మేజర్‌న్యూస్: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో రూరల్ ఏరియాలో ఈరోజు సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నడికుడి సబ్ స్టేషన్ పరిధి శ్రీనగర్ సబ్‌స్టేషన్ పరిధి లోని గ్రామాలకు గృహ అగ్రికల్చర్ మోటార్స్ పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు రైతులు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి 9 గంటల వరకు త్రీఫేస్ సరఫరా ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏడిఈ వీరేశ్వర రావు తెలియజేశారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నందు గురువారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. డిపో లో అధికంగా హెచ్ ఎస్ డి ఆయిల్ సాధించిన ఇద్దరు డ్రైవర్లు షేక్ బాజీ షరీఫ్, షేక్ రషీద్ లను కాష్ అవార్డుతో, పూల మాలతో సత్కరించారు. వీరిని ఆదర్శం గా తీసుకొని డిపో లోని డ్రైవర్ లు అందరూ కూడా హెచ్ ఎస్ డి ఆయిల్ సేవ్ చేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజరు జి ఎస్ వి వి కుమార్ కోరారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని న్యూ వెల్లంపల్లికి చెందిన పోతురాజు వెంకటేశ్వర్లు కుమార్తె హర్షితకు (2 సంవత్సరాలు) జ్వరం రావడంతో పెద్ద కుమార్తె లక్ష్మితేజస్విని (6 సంవత్సరాలు) ఇద్దరిని తీసుకుని వైద్యం కోసం పల్సర్ బైక్ (ఏపీ 39 హెచ్‌ఎల్ 4543)పై బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్తుండగా పొలం పని నిమిత్తం వెళ్తున్న కోరుకొళ్ల సంపూర్ణను కూడా బైక్ పై ఎక్కించుకొని వెళ్తుండగా వేగంగా వచ్చిన లారీ (ఏపీ 39 టి 2646) ఢీకొనడంతో బైక్ పై ఉన్న కోరుకొళ్ల సంపూర్ణ (49 వయసు), పోతురాజు లక్ష్మీ తేజస్విని అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన పోతురాజు వెంకటేశ్వర్లుని చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన హర్షితను ఆస్పత్రి కి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ పివి ఆంజనేయులు, ఎస్సై షేక్ రబ్బాని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాకుమాను వారి తోట ఉప-కేంద్రం పరిధిలో గల విద్యుత్ లైన్ మరమ్మత్తుల నేపధ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు వసంతరయపురం ఫీడర్స్ పరిధిలోగల వసంతరాయపురం, బొంగరాల బీడు, సంజీవయ్య నగర్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పి. హెచ్.ఖాన్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ 4 గుంటూరు మరియు యం.రవికుమార్, అసిస్టెంట్ ఇంజినీర్, డి-9 సెక్షన్, గుంటూరు వారు తెలిపినారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

## చంద్రబాబు అరెస్టుతో.. సానుభూతి పవనాలు వీస్తున్నాయా..!!

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా చంద్రబాబు భార్య భువనేశ్వరీ అనేక ఇక్కట్లు పడుతున్నారని ఎప్పుడు వెలుపలికి రాని ఆమె ఇప్పుడు చేస్తున్న అన్యాయంపై గొంతు ఎత్తాల్సిన అవశ్యకత ఏర్పడిందని సానుభూతి వ్యాఖ్యలు చేస్తున్నారు.

**ఎన్నికలపై సిఎం జగన్ వ్యాఖ్యల నేపధ్యంలో టిడిపి సన్నాహాలు:**

మార్చి, ఏప్రిల్ మాసంలో సార్వత్రిక ఎన్నికలు ఉండవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించిన నేపధ్యంలో అందుకు అనుగుణంగా టిడిపి అడుగులు వేస్తుంది. ఒక వైపు చంద్రబాబు అరెస్టు వ్యవహారాన్ని సానుభూతిగా మార్చుకుంటూనే మరో వైపు నియోజకవర్గఅలలో ఎన్నికల వాతావరణానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది.భూతల వారీగా ఓట్లను పరిశీలించుకుంటున్న టిడిపి నేతలు, ఉనప్పుడి తొలగిపోకుండా జాగ్రత్తలు పడుతున్నారు. ఇదిలావుండగా జనసేన బలంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించుకున్న రెండు పార్టీలు జనసేన గెలుస్తుందనుకున్న నియోజకవర్గాలను వారికి కేటాయించే అవకాశాలు ఉన్నాయి. దీనిలో భాగంగా పల్నాడు జిల్లాలోని నర్సరావుపేట నియోజకవర్గంను జగసేనకు కేటాయించాలని భావిస్తున్నట్లుగా తెలుసోంది. అయితే, ఇప్పటి వరకు టిడిపి ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన డాక్టర్ అరవిందబాబు పరిస్థితి ఏమిటన్న విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. బిసి సామాజిక వర్గంకి చెందిన అరవిందబాబు ను కాదని వేరే వారికి టిక్కెట్ కేటాయిస్తే బిసీలలో వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశం ఉంది. దీంతో ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించవచ్చనన్న భావన కూడా టిడిపి వర్గాలలో ఉంది. ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సానుభూతి ఎక్కువగా ఉన్న డాక్టర్ అరవిందబాబు ఈ దఫా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అనుచరులు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, జిల్లాలో టిడిపికి పూర్వవైభవం తీసుకురావడానికి శత విధాల ప్రయత్నాలు చేస్తున్న టిడిపి అందుకు అనుగుణంగా చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో వచ్చిన సానుభూతి ఎన్నికల్లో పనిచేసే అవకాశాలు ఉన్నాయి.

**నర్సరావుపేట పార్లమెంట్ సీటుపై చిన్నమ్మ చూపు:**

చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో ఒక వైపు సానుభూతి పవనాలు, మరోవైపు కమ్మ సామాజిక వర్గంకు చెందిన ఓటర్లు అధికంగా ఉండటం, మోడి చరిస్మాతో నర్సరావుపేట సీటును గెలుచుకోవచ్చన్న భావనతో బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరీ నర్సరావుపేట నుంచి పోటీ చేయాలన్న భావనకు వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఇప్పటికే టిడిపి తరుపున మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు , పుట్టా సుధాకర యాదవ్ కుమారుడు ,ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టా మహేష్ యాదవ్ పోటీ చేయనున్నారన్న ప్రచారం ఉంది. అయితే ఒక వేళ టిడిపి, జనసేన, బీజేపి కలిసి పోటీ చేస్తే ఆమె బీజేపి తరుపున ఇక్కడి నుంచి పోటీ చేయనున్నారన్న ప్రచారం జరుగుతోంది.ఇదిలావుండగా, వైసిపి ఎంపి కృష్ణదేవరాయలు మంచి విజన్ ఉన్న నేత, పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందిన నేత. ఏడు నియోజకవర్గాలలో తన స్వంత నిధులతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పల్నాడులో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వరికపూడిశెలతో పాటు కేంద్ర విద్యాలయాలు తీసుకొచ్చిన ఘనతకూడా ఆయనకే దక్కుంది. పొలాల బాటలను తీర్చి దిద్దిన ఎంపిగా పల్నాడు పేరు తెచ్చుకున్నారు. అదే విధంగా కమ్మ సామాజికవర్గానికి చెందిన కృష్ణదేవరాయలుకు ఆసామాజిక వర్గం నుంచే కాకుండా ఇతర సామాజిక వర్గాలలో కూడా పేరు కృష్ణదేవారాయలుకు మంచి పేరు ఉండటం విశేషం. అయితే ఏ విధంగానైనా జిల్లాను కైవశం చేసుకోవాలని భావిస్తున్న టిడిపి,జనసేన కూటమి ఎలాంటి వ్యూహాలకు పదును పెడుతుందో వేచి చూడాలి. మొత్తం మీద చంద్రబాబు అరెస్టు నేపధ్యంలో టిడిపి సానుభూతి పవనాలతో పుంజుకుందని చెప్పవచ్చు.

## వీవీ ప్యాట్లను సిద్దం చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ డే తరువాత ఎఫ్ఎల్సీ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, కేంద్ర , రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ కాస్ట్ ద్వారా చెకింగ్ ను నిరంతరం పర్యవేక్షిస్తుంద'న్నారు. బెల్ కంపెనీ ఇంజనీర్లకు సహాయంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులకు విధులు కేటాయించటం జరిగిందని, వారికి కేటాయించిన విధులు నిర్దేశించిన ఎస్ఓపీ ప్రకారం నిర్వహించాల న్నారు. ఎఫ్ఎల్సీ పకడ్బందీగా నిర్వహించటానికి పూర్తి స్థాయిలో పటిష్ట ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగులు అత్యంత జాగ్రత్తగా వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి ఎఫ్ఎల్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, ఎఫ్ఎల్సీ ప్రత్యేక అధికారి ఉపాధి అధికారి రఘు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ కె స్వాతి, ఏఈఆర్వోలైన తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎలక్షన్ డిటీలు, ఎఫ్ఎల్సీకి విధులు కేటాయించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# విధేయత, సమర్ధతకు సీఎం పట్టం

- విశ్వసనీయత లేళ్ళ అప్పిరెడ్డి సొంతం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని
- మంత్రి విడదల రజినిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పార్టీ పట్ల విధేయత.. కార్యక్రమాల నిర్వహణ పట్ల నిబద్ధత.. ప్రజల్లో విశ్వసనీయత.. ఉంటే పదవులు వాటంతటవే వచ్చి వరిస్తాయనడానికి లేళ్ళ అప్పిరెడ్డి జీవితమే ప్రత్యక్ష నిదర్శనమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని వ్యాఖ్యానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఏనాడూ పదవుల కోసం ప్రాకులాడకుండా.. ఎత్తిన పార్టీ జెండా దించకుండా.. పార్టీ అధినేత వైయస్ జగన్ తనకు అప్పగించిన పనిని తూచా తప్పకుండా నిర్వర్తిస్తూ.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర కార్యాలయ పర్యవేక్షకుడిగా, శాసనమండలి సభ్యుడిగా ఎదిగినా కూడా ఒదిగి ఉన్నారు కనుకనే ఆయనకు ప్రభుత్వ విప్‌గా రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభించినట్లు ఆమె వెల్లడించారు. శాసనమండలి విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శు క్రవారం గుంటూరు పట్టాభిపురంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి విడదల రజినిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రజిని ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి విడదల రజిని మాట్లాడుతూ, పార్టీలో సమర్థులైన వారిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. అందుకు తాజా నిదర్శనం ప్రభుత్వ విప్‌గా లేళ్ళ అప్పిరెడ్డి నియామకమని ఆమె పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా.. కేంద్ర కార్యాలయ పర్యవేక్షకుడిగా రాష్ట్ర స్థాయిలో లేళ్ళ అప్పిరెడ్డి అందిస్తున్న సేవలు అనితరసాధ్యమన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పార్టీ పటిష్టతకు లేళ్ళ అప్పిరెడ్డి చేస్తున్న కృషి అనిర్వచనీయమని మంత్రి కొనియాడారు. లేళ్ళ అప్పిరెడ్డి విశేష రాజకీయ అనుభవం ముందు తామంతా చాలా చిన్నవారమనీ.. ఆయనతో కలిసి పని చేయడం ద్వారా పూర్తి రాజకీయ పరిణితితో పార్టీని మరింత బలోపేతం చేస్తామనీ.. ఆమె తెలిపారు. పార్టీ పెద్దల సూచనలు, సలహాల మేరకు లేళ్ళ అప్పిరెడ్డి పర్యవేక్షణలో రానున్న ఎన్నికలకు సమాయత్తం అవుతామని ఆమె చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని మంత్రి విడదల రజిని ప్రకటించారు. శాసనమండలి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ఎక్కడైనా ప్రజలతో అనేకమార్లు అడిగించుకుని అరకొరగా లబ్ధి చేకూర్చే ముఖ్యమంత్రులను చాలా మందినే చూశాం కానీ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత ప్రజలకు ఏం కావాలో తనే స్వయంగా అడిగి తెలుసుకుని పరిపూర్ణంగా పనిచేసే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌ను దేశం మొత్తం చూస్తున్నట్లు చెప్పారు. కులం చూడకుండా.. మతం చూడకుండా.. పార్టీలను కూడా పట్టించుకోకుండా అర్హులైన వారందరికీ ఆర్థిక లబ్ధి చేకూర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారని తెలిపారు. ఆయన సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో జీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపధ్యంలో అటు రాష్ట్రంలో ఇటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పట్ల, ప్రభుత్వ పనితీరు పట్ల పూర్తి అనుకూల పవనాలు వీస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలనీ.. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ కొనసాగాలనీ.. స్వయంగా ప్రజలే కోరుకుంటున్న వాతావరణం సర్వత్రా నెలకొని ఉన్నట్లు ఆయన చెప్పారు. అయినప్పటికీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులుగా తాము పూర్తి సమన్వయంతో వైయస్ జగన్ ఆదేశాల మేరకు నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఉంటామని తెలిపారు. ప్రజల మేలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఒక యజ్ఞంలా జరిగిన ప్రగతిని, అమలవుతున్న అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓట్లు వేయవలసిందిగా ప్రజల్లో మరింత అవగాహన పెంచుతామని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పార్టీ నేతలందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి రానున్న ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తమ హయాంలో మంచి జరిగిందని భావిస్తేనే ఓటేయండని ధైర్యంగా పిలుపునిచ్చిన వైయస్ జగన్‌ను అందరూ మంచి మనసుతో ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి వెంట జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్, చిలకలూరిపేట నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి) తదితరులు ఉన్నారు.

## వేద ప్లాటినం హైబ్రిడ్ ప్రత్తి విత్తనంతో అధిక దిగుబడి

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

క్రోసూరు మండల పరిధిలోని 88 తాళ్లూరు గ్రామంలో వేద సీడ్స్ వారి హైబ్రిడ్ ప్రత్తి విత్తనం వేద ప్లాటినం బిజీII పంటను పొత్తూరి గోవిందరాజులు అనే రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 750 మంది రైతులు హాజరై పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వేద సీడ్స్ మార్కెటింగ్ డిజిఎం దావులూరి నాగబాబు మాట్లాడుతూ వేద ప్లాటినం హైబ్రిడ్ ప్రతి



విత్తనం అన్ని రకాల నేలలకు అనువైన వంగడం అని, గులాబీ పురుగు, దోమపోటు,ఇతర తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. ప్రతి తీయుటకు చాలా సులువైన విత్తనమని, ప్రతి చెట్టుకు 80 నుండి 100 కాయలను కలిగి ఉంటాయని, ఎకరాకు 17 నుండి 22 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు కే. పెద్దిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, రవితేజ మరియు డీలర్లు, ఏరియా మేనేజర్ జే.రమేష్ రీజనల్ మేనేజర్ తోట సుబ్రమణ్యం, నామా శ్రావణ్ కుమార్, సాంబశివరావు మరియు మార్కెటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్లలో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన 7 అధ్యాపకులు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్ట్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, డాక్టర్ పీలే కే.అబ్రహం, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కే.వెంకట రావ్, డాక్టర్ కే.బాలమురుగన్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్లలో నిలిచారని తెలియజేసింది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 2022 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్ల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మెట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల



22 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసింది. అందులో భాగంగా రీసెర్చ్ వర్క్స్, రీసెర్చ్ పబ్లికేషన్స్, హెచ్ ఇండెక్స్, సైటేషన్స్, రీసెంట్ పబ్లికేషన్స్, ఇతరత్రా పబ్లికేషన్స్‌లలో ఈ 7 అధ్యాపకులు ప్రచురించిన పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకుని వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్లలో గుర్తించారని వెల్లడించింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 7గురు ప్రొఫెసర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రస్తుతం రాజకీయాల్ని చూస్తుంటే జుగుప్స కలుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

సదాశివరావు వైద్యం అందించారు. నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా విద్యా సంస్థలను స్థాపించారు. జీవితంలో సేవ అనేది ఒక భాగం కావాలి. ఇతరుల కోసం మన ఆదాయంలో కొంత ఖర్చుపెట్టాలి. రైతుల హక్కుల కోసం సదాశివరావు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ప్రజా వైద్యుడిగా జనం గుండెలను గెలుచుకున్నారు' అని వెంకయ్య నాయుడు కొనియాడారు.

**CHANGE OF NAME**

I, PATHAN IMRAN KHAN S/o KHASIM, R/o. D.No.10-51, Near Masid Street, Challavaripalem, Ankireddypalem Rural, Guntur, A.P.-522005, hereby state that my name in my Passport No.T4171090 was wrongly recorded as PATTAN IMRAN KHAN. My actual and correct name as per my ID proof is PATHAN IMRAN KHAN.

## చెరువుకు చేరుతున్న సాగరు జలాలు: మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మంచినీటి చెరువుకు సాగరు జలాలు చేరే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ నుండి త్రాగు నీరు విడుదల చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మంచి నీటిని త్రాగునీటి చెరువులో నింపడం కొరకు శుక్రవారం మోటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు మోటర్ల ద్వారా వస్తున్న నీటిని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ రమణ, ఏ ఈ శ్రీనివాసరావు, 32 వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల చెరువులోని నీరు ఆవిరైపో తున్నా యన్నారు. ఈ విషయం గమనించి ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్కేబిఆర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కి ఆహ్వానం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, కంప్యూటర్ సైన్స్, లైబ్రరీ, పొలిటికల్ సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషనల్ సబ్జెక్టులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి 2023- 24 సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో 55% మార్కులు కలిగి ఉండాలని, నెట్ సెట్ లేదా పీహెచ్డీ అర్హత ఉండి అనుభవంతో పాటు కంప్యూ టర్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఈనెల 16వ తేదీ అనగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి కళాశాలలో దరఖాస్తులు స్వీకరించబడతాయని, సాయంత్రం 3 గంటలకు ఇంటర్వ్యూలో అభ్యర్థులు పాల్గొనాలని సూచించారు.

## బంగారు తల్లి పోగ్రస్ కార్డుల ఆవిష్కరణ



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "నేటి ఆరోగ్య వంతమైన బాలికే- రేపటి సుసంపన్నమైన సమాజానికి సూచిక" అనే నినాదంతో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ గారు ప్రారంభించిన బాలికల హిమోగ్లోబిన్ ను నమోదు చేసే బంగారు తల్లి ప్రోగ్రెస్ కార్డుల ఆవిష్కరణ శనివారం మధ్యాహ్నం జరిగింది. బాలికలచే బంగారుతల్లి ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత "రక్తహీనతపై పోరాడుదాం-ఆడపిల్లలను కాపాడుకుం దాం" అంటూ బాలికల తల్లి తండ్రులచే ప్రతిజ్ఞ చేయిం చారు. రాష్ట్రంలో పల్నాడు జిల్లాలో మొదటి సారిగా ఈ వినూత్న కార్యక్రమం అమలు అవుతుంది. రక్తహీనత నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రవేశ పెట్టిన బంగా రు తల్లి పోగ్రెస్ కార్డు తమ పిల్లలకు ఎంతగానో ఉపయో గపడుతుందని చాలమంది తల్లి తండ్రులు అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈఓ-2 సత్యనారా యణ, ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి,మహిళా పోలీస్ శిల్ప, సిఅర్.పి వి. శివ,ఉపాధ్యాయులు,తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలలో బంగారు తల్లి కార్యక్రమం



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట మండలం బొప్పుడి హైస్కూల్ లో బంగారు తల్లి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా స్థానిక తహశీల్దార్ జి. సుజాత పాల్గొన్నారు. బంగారుతల్లి హెూమోగ్లోబిన్ ప్రోగ్రాస్ కార్డు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భ ంగా సుజాత మాట్లాడుతూ ఈ కార్డు ద్వారా హిమోగ్లోబిన్‌ను గుర్తించి రక్తహీనత నుండి బాలికలను కాపాడ వచ్చన్నారు. అదే విధంగా వ్యాధుల రాకుండా ఆరోగ్య వంత మైన జీవితం పొంద వచ్చున్నారు. పిల్లలు తప్పక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. అంతే కాకుండా గుడ్డు చిక్కి జావ వినియోగించుకోవాలని కోరారు. ఇదే విషయం తల్లిదండ్రులు తో కూడా చర్చించాలని ఆమె ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు బి.వెంకటేశ్వర్లుతో పాటు వి.ఆర్.ఓ. జగన్, ఆర్.ఐ. బాషా, ఏ.ఎన్. ఎం. అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నా రు. ఇందులో భాగంగా విద్యార్థుల తో బంగారు తల్లి ప్రతిజ్ఞ చేయించారు. విద్యా ర్థులతో కలిసి తహశీల్దార్ సుజాత మధ్యహానం భోజనం చేశారు.

### స్థానిక క్యాంప్-2 మండల పరిషత్ పాఠశాలలో ...

విజయపురిసౌత్, మేజర్ న్యూస్: స్థానిక క్యాంప్-2 మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం బంగారు తల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాచర్ల ఎంపీడీవో సరోజినిదేవి విద్యార్థినులకు,వారి తల్లులకు రక్తహీనతపై పోరాటం లో భాగం గా కుమార్తెలకు ఆరోగ్యకర ఆహారమైన గ్రుడ్డు, పాలు, ఐరన్ పుష్కలంగా ఉండే పదార్థాలను, ఐరన్-ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు క్రమం తప్పకుండా తీసుకోవా లని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హిమోగ్లోబిన్ పరీక్ష చేయించి పిల్లలహిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకునేలా కృషి చేయాలని కోరారు. అనంతరంతల్లిదండ్రులచే విద్యార్థినులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి బంగారుతల్లిగా ఎదగటానికి కృషి చేస్తానని ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయిం చారు. ఆ తరువాత విద్యార్థినులకు, తల్లిదండ్రులకు హిమో



గ్లోబిన్ ప్రోగ్రెస్ కార్డులను అంద జేశారు. ఈకార్యక్రమంలో మాచర్ల డిప్యూటీ తహసిల్దార్ వాణి, ఎంఈవో అల్లి సురేష్, ఈవో కోటేశ్వరావు, నాగులవరం సర్పం చ్ గోగిరెడ్డి వెంట్రావమ్మ వెంకటేశ్వ రరెడ్డి, ఆర్ఎస్ఐ ఫణికుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి, పాఠశాల హెచ్ఎం ఏ మల్లిఖార్జున రావు, ఉపాధ్యాయులు ఎస్.కె. మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వనరుల కేంద్రం పరిశీలించిన జిల్లా అధికారులు



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట మండలం కావూరు, లింగంగుంట్ల పరిధిలోని జిల్లా వనరుల కేంద్రాన్ని జిల్లా అధికారులు పరిశీలించారు. జిల్లా వనరుల కేంద్రం డిడిఏ సమత్ శివ కుమారి, ఏరువాక కేంద్రం సైంటిస్ట్ జి రమేష్, ఏ డి ఏ జిల్లా వనరుల కేంద్రం శివ కుమారి , నరసరావుపేట సహా వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ పి మస్తానమ్మ సందర్శించిన వారిలో ఉన్నారు. కావూరు లింగంగుంట్ల పరిధిలోని మాస్ ట్రాప్పింగ్ లో అందజేసిన గులాబీ రంగు పురుగు లింగాకర్షణ బుట్టలను వారు పరిశీలించినారు. పత్తిలో గులాబీ రంగు పురుగు ఉధృతి లేదని గమనించినారు. మిరప మొక్కజొన్న పొలాలను కూడా పరిశీలించారు మిరప లో తెల్ల దోమ నివారణకు వేప నూనెతో ప్రొఫైనోపాస్ మందులు కలిపి పిచికారి చేయాలని తెలిపారు అనంతరం గ్రామ రైతులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి శ్రీలత, వ్యవసాయ విస్తరణ అధికారి జి .పి.శ్రీనివాసరావు,వి. ఏ .ఏ లు, రైతులు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన గుత్తా ప్రసాద్



నాదెండ్ల, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన భార్య నారా భువనేశ్వరి చేపట్టిన నిరసన దీక్షకు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు గుత్తా ప్రసాద్ తన మిత్ర బృందంతో కలిసి సంఘీభావం తెలిపారు. శుక్రవారం రాజమండ్రి లోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గుత్తా ప్రసాద్ తన మిత్రబృందంతో నారా భువనేశ్వరినీ మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. నారా, నందమూరి కుటుంబాలకు కార్యకర్తలు, తెలుగుప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని సంఘీభావంలో ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు ఆరోగ్య క్షేమ సమాచారం అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ మీలాంటి కార్యకర్తలు అండగా ఉండగా అధినేత చంద్రబాబు ను ఎవరు ఏం చేయలేరని తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలం అని, త్వరలోనే కార్యకర్తలు అందరి సంకల్ప బలంతో చంద్రబాబు నాయుడు తిరిగి ప్రజా క్షేత్రంలోకి నూతనోత్తేజంతో అడుగు పెడతారని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు గుత్తా ప్రసాద్ తో పాటుగా చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పావులూరు మహేష్ బాబు, జల్లెడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు గారు జైలులో లేరు.. జనం గుండెల్లోవున్నారు: వట్టికుంట



పెదకూరపాడు మేజర్‌న్యూస్: తన 45 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేసిన మహా నాయకుడు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారు దుర్మార్గపు పాలకులు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబు గారిపై అక్రమంగా ఒక ఆధారం చూపకుండా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వట్టికుంట శేషగిరిరావు గారు మాట్లాడుతూ చంద్రబాబు గారు జైలులో లేరు, జనం గుండెల్లో ఉన్నారని, చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ దేశ, విదేశాల్లో శాంతియుతంగా తమ నిరసనలు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం ముసుగులో వైసీపీ ప్రభుత్వం అవినీతి చేస్తుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, అధికార దుర్వినియోగం చేసి, చంద్రబాబు గారిని అరెస్టు చేశారని, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని, చంద్రబాబు నాయుడు గారి అరెస్టు బాధాకరమని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు గారి అరెస్టుతో వైసిపి మరింత దిగజారి పోయిందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. మీ కోసం మేము ఉన్నామంటూ ఐటి ఉద్యోగులు గర్జిస్తున్నారని అన్నారు.రాజమహేంద్రవరం జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు గారి ఆరోగ్యం క్షీణించడంతో ఇప్పటికీ ఐదు కిలోలు బరువు తగ్గారని, ఇంకో రెండు కిలోలు తగ్గితే అది కిడ్నీలకు ప్రమాదకరం మరోవైపు స్కిన్ అలర్జీ బాధిస్తుందని ఆయనకు ప్రత్యేక చికిత్సలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిని జైల్లో ఉంచి, ఇంత కఠినంగా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:పట్టణంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాల నందు మాచర్ల పిఎస్ఆర్ మీనాక్షి ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. హాస్పిటల్ డాక్టర్ల బృందం కౌశిక్, మార్క్, శ్రీను, ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కండ్లకు సంబంధించిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన వారికి మందులు కళ్ళజోళ్ళు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బృంగా లక్ష్మీ ప్రసన్న, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు సాయి ఎడ్యుకేషనల్ సెక్రటరీ అక్కినేని అనిల్, పాఠశాల ప్రిన్సి పల్ వైరమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధుర వాణి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## తోట కొటేశ్వరావు మృతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి తోట రామాంజనేయులు తండ్రి తోట కోటేశ్వరరావు శుక్రవారం పరమపదించారు. నియోజకవర్గం జనసేన నాయకులు పెంటేల బాలాజి పురుషోత్తమ పట్నంలోని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి ఎల్ బి నాయుడు, యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, మల్లా కోటి, కార్యదర్శి పాపన హనుమంతరావు, నాదెండ్ల మండల నాయకులు జి డి నాయుడు, పట్టణ నాయకులు అచ్చుకోల అరుణ్, బైరా భాను, ముద్దా యోబు, అమరేశ్వరి, పగడాల, ఎస్ ఆర్ శ్రీను, గోవిందు గణపతి పాల్గొన్నారు.

# సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రతి శిబిరంలో 14 రకాల వైద్య పరీక్షలు 172 రకాల మందులు..**

**స్పెషలిస్ట్ వైద్యుల సేవలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మంత్రి అంబటి రాంబాబు**

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తొండపి గ్రామంలో జరిగిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్య వ్యాధులు ఈ కోపకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏరకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహదపడుతుందన్నారు. ప్రతి శిబిరంలో ఇద్దరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో పాటు గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీల నుంచి ఇద్దరు చొప్పున మొత్తంగా నలుగురు వైద్యులను అందుబాటులో ఉంటున్నారన్నారు. ఉచితంగా పరీక్షలు.. మందులు ప్రతి క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచారు. గత పరిపాలనలో ఏ ప్రభుత్వము ఈ స్థాయిలో నేరుగా వైద్య శిబిరాలను నిర్వహించలేదని, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్టు వైద్య సేవలు గడప వద్దకే రావటం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షులు నక్క శీను, జెసిఎస్ మండల ఇన్చార్జి రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, తహసిల్దార్ భవాని శంకర్, పిఓపి అండ్ ఆర్‌డి రూపవతి, డాక్టర్ రమాదేవి, తదితరులున్నారు.

## జెవివి ప్రచురణ పుస్తకాలు పంపిణీ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పంపిణీ ఈ నెల 15వ తేదీన వచ్చే మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సహకారంతో పట్టణంలోని చాణక్య హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ప్రచురణల పుస్తకాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. రేపటి నుండి ప్రారంభమయ్యే, దసరా సెలవుల్లో పుస్తకాలు చదవడం అలవాటు చేయాలనే వుద్దేశంతో పుస్తకాలు ఇస్తున్నట్టు పల్నాడు జిల్లా జెవివి అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు తెలిపారు. అలాగే శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని, మూఢ విశ్వాసాలను ఖండించాలని విద్యార్థులకు తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి 25రకాల కథల పుస్తకాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో లాలు దాదా సాహెబ్ సేవా సమితి అద్యక్షులు సిద్ధాంతి కరిముల్లా, చేవూరి కృష్ణమూర్తి, పాఠశాల డైరెక్టర్ అబ్బరాజు సీతారామ రావు, వుపాధ్యాయిని ఉపాధ్యాయులు వున్నారు.

## టీడీపీ, జనసేన కలయికతో ప్రభంజనమే:డాక్టర్ చదలవాడ

నరసరావుపేట (మేజర్ న్యూస్): టీడీపీ, జనసేన కలయికతో 2024లో జరిగే ఎన్నికల్లో ప్రభంజనం ఖాయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా॥చదలవాడ అరవింద బాబు,జనసేన ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలని అన్నారు.'చంద్రబాబు కోసం ఒక నియంత పై పోరాటానికి 'బాబుతో నేను' పేరుతో శుక్రవారం పట్టణంలో స్థానిక 10 వార్డ్ బస్ స్టాండ్ వెనుక టీడీపీ సీనియర్ నాయకులు పూదోట రాయన్న స్వగృహం వద్ద నుండి ధర్నా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్ర ప్రజానీకం ముక్తఖకంఠంతో ఖండిస్తోందని అన్నారు.చంద్రబాబు అరెస్టుతో వైసీపీ పరిస్థితి మరింత దిగిజారిపోయిందని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ,జనసేన ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు.రూ.వేల కోట్ల అవినీతి కేసులో కూరుకుపోయిన సీఎం జగన్,రాష్ట్రంలో ఆరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు.తమ నాయకుడిని జైల్లోనే పెట్టి ఎన్నికలలో తిరిగి అధికారం పొందాలని సీఎం జగన కుట్ర చేస్తున్నారని అన్నారు. రోజులు గడిచే కొద్దీ అవినీతి ఏమి జరగలేదని అంటారని ఎద్దేవా చేశారు,ఫైబర్ నెట్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చినందుకా అక్రమాలు జరిగాయని అంటున్నారని నిలదీశారు. ఫైబర్ నెట్‌లో అక్రమాలు జరిగాయని సీఐడీ అధికారులు చెబుతుండం సిగ్గు



చేటని అన్నారు. ప్రజలకు టెక్నాలజీ అందించిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని అన్నారు.త్వరలోనే మచ్చలేని నేతగా జైలు నుంచి తిరిగి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డా॥లలిత్ సాగర్,విలయం రాజు, పూదోట రాయన్న, పూదోట రాజు, థామసమ్మ, వంశీ,దుర్గ గణేష్, శారదా, బండారుపల్లి విశ్వేశ్వర రావు, అల్లంశెట్టి మోహన్ రావు,నాగవరపు హనుమ ప్రసాద్,కొట్ట కిరణ్ కుమార్,వాసిరెడ్డి రవీంద్ర,అబ్బురి శ్రీనివాసరావు,చెన్నూపాటి నాగేశ్వరావు,మల్లవరపు శ్యాం, నాగూర్, రఫీ, కరీం, మస్తాన్ వలి,బాబావాలి, సుభాని, చెన్నయ్య,నరహరి,తిరుమలకొండా నరసింహారావు, బాలస్వామి,అంకమ్మ చౌదరి, బంగారం, జల్లపల్లి శేషమ్మ,దాసరి ఉదయశ్రీ, ఉడతా రమణ, దవులూరి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలోకి బాబుని రానివ్వకుండా ఉండే అందుకే జగన్ కుట్ర:యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు నమోదు చేసి 34 రోజులుగా రాజమండ్రి జైలుకే పరిమితం జగన్మోహన్‌రెడ్డి చేశారన్నారు. జైల్‌లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా చంద్రబాబుని ఇబ్బందులకు గురి చెయ్యడం దుర్మార్గపు చర్య అన్నారు. ఎన్నో ఏళ్లుగా క్రమశిక్షణతో ఆహార అలవాట్లు కలిగిన చంద్ర బాబు ఆరోగ్యం దెబ్బతీసి, ప్రజాక్షేత్రంలోకి రానివ్వ కుండా ఉండేందుకు జగన్ కుట్ర పన్నుతున్నాడన్నారు. చంద్రబాబు కి రాజమండ్రి జైలులో జైలు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. చర్మ సంబంధిత పరిరక్షణకు వేడి నీళ్లు కూడా అందించడం లేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితం 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకి కనీస అవసరాలు కల్పించడంలో ప్రభుత్వం విఫల మైందని అన్నారు. వాతావరణం వేడిగా ఉండటం వలన చంద్రబాబు నాయుడు డిహైడ్రేషన్‌కు గురయ్యారు అన్నారు. చంద్రబాబు నాయుడుకి కొన్నేళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సామర్లకోటలో జరిగిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేశారని, ఇది ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదని అన్నారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. విశాఖపట్నంలో రాజధాని కోసం చేపడుతున్న నిర్మాణాలపై ప్రభుత్వం స్టే విధించిందని, అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి తమ పంతాన్ను కొనసాగిస్తు న్నారన్నారు. పరిపాలనలో విఫలమైన వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో ఓడించి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.



## చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులపై గళమెత్తుదాం: కన్నా పిలుపు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: మండలంలోని భట్లూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన "బాబుతో నేను సైతం" కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశంపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. రాజకీయ కక్షతో చంద్రబాబు పై పెట్టిన కేసును ఖండిద్దాం... తప్పుడు కేసులపై గళమెత్తుదాం...జగన్ కుట్రను ఎండగడదాం...బాబుతో నేను అని చాటి చెబుదాం అనే కరపత్రాలను గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కన్నా లక్ష్మీనారాయణ, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వర రావు, భట్లూరు గ్రామ సర్పంచ్ ఈదర రామారావు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఆళ్ల సాంబయ్య, తోరటి వెంకటరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఐ.జి. మున్సిపల్ స్కూల్లో బంగారుతల్లి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఏపీ ప్రభుత్వం చేపట్టిన బంగారు తల్లి పథకంలో భాగంగా శుక్రవారం భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన రక్తహీనతపై జగనన్న ప్రభుత్వం పోరాడుతుందన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, ఆడపిల్లలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆడపిల్లలందరూ హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆరోగ్య విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు, ఎంఈఓ కె.లక్ష్మీ, 32వ వార్డ్ కౌన్సిలర్ రాజేంద్ర, స్కూల్ హెడ్మాస్టర్, రమణారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడును తండ్రికి అప్పగించిన పోలీసులు

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ ఁ అక్టోబర్ 13 ఁ తప్పిపోయిన చిన్న బాబును కొద్ది నిమిషాలలోనే తండ్రికి అప్పగించినట్లు పిడుగురాళ్ల పోలీసులు పేర్కొన్నారు. వివరాలు ప్రకారం పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో చిన్న బాబు ఒక్కడే తిరుగుతుండగా అక్కడి వారు స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ బాలుడును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతటా బాలుడను వివరాలు అడగ్గా తన పేరు సిద్ధు అని చెప్పాడు అనంతరం బాలుడు ఫోటోను వివిధ వాట్సప్ గ్రూపులకు పంపించి సమాచారం సేకరించామని, కేవలం 10నిమిషాలలోనే బాలుడను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. బాలుడుని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పచెప్పినందుకు వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.



# సాగునీరు అందించి పంటలను కాపాడాలి

**త్రాగునీటి చెరువులు నింపాలి**

**చంద్రబాబు ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది**

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ**



వినుకొండ మేజర్‌న్యూస్: రాష్ట్ర రైతాంగం కష్టాల్లో ఉందని సాగర్ జలాలను విడుదల చేసి పంటలను కాపాడాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని నాడు చంద్రబాబు నాయుడు గోదావరి నది జలాలను సాగర్ కుడి కాలువకు అనుసంధానం చేసే స్కీం చేపట్టగా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. ఆర్థటిక్ కూడా సాగునీరు అందక లక్షలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదంలో ఉన్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షల క్యూసెక్కు గోదావరి జలాలు వృధాగా సముద్ర పాలవుతున్నాయని అన్నారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పల్నాడు ప్రాంత ప్రజల శాశ్వత త్రాగునీటి పథకానికై నాడు టిడిపి హయాంలో 600 కోట్లతో వాటర్ గ్రేడ్ జలజీవన్ మిషన్ పథకం తీసుకొచ్చి ఇంటింటికి కొలాయి ఇచ్చే బృహత్తరమైన పథకాన్ని తీసుకొస్తే 4 ఏళ్ళు గడుస్తున్నా నేటికీ తాగునీటి పథకం చేపట్టకపోవడం అసమర్థ వైసిపి పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి తన కేసుల మాఫీ కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారే తప్ప ప్రజల కష్టాలు, సమస్యలు పరిష్కరించడానికి కాదని విమర్శించారు. కృష్ణా జలాల పంపిణీలో మన హక్కులు సాధించుకోవాలని, నీటి కేటాయింపుకి దినేష్ కుమార్ కమిటీ అవసరం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని వైసిపి ఎంపీలు ఎందుకు ప్రశ్నించలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడిని నివారించేందుకు సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేసి చెరువులు నింపి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని అలాగే సాగునీరు అందజేసి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా సమావేశం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయుబ్ ఖాన్ టిడిపి నాయకులు రొడ్డా వీరాంజనేయరెడ్డి, పల్లమీసాల దాసయ్య, హనుమాన్ నాయక్ లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు నందిగామ విద్యార్థిని ఎంపిక



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీలకు నందిగామ విద్యార్థిని ఎంపిక య్యింది. చిత్తూరు జిల్లా మదనపల్లిలో అక్టోబర్ 7నుండి 9 వరకు జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-19 రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. గుంటూరు జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించిన నందిగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పచ్చా తిరుమలవెంకట హరిప్రియ, నల్లగొండ రమ్య లను, రాష్ట్ర జట్టకు ఎంపికయిన పచ్చా తిరుమల వెంకట హరిప్రయను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ దార్ల చిట్టెమ్మబాబు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబర్ చివరి వారంలో పంజాబ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లాకు పిచ్చయ్య తెలిపారు.

## ఉత్సాహంగా దసరా సాంస్కృతికోత్సవం



రెంటచింతల మేజర్‌న్యూస్: దసరా సాంస్కృతికోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక ఫాతిమా విద్యానికేతన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ అలంకరణలతో, శాస్త్రీయ నృత్యాలతో, బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. వివిధ పూల సముదాయంతో బతుకమ్మలను ఏర్పాటు చేసి దుర్గాదేవికి పూజలు చేసి ఆటపాటలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. దేవీ ఆరాధనల్లో భాగంగా శరన్నవరాత్రులలో దేవీ అలంకార భూషితమైన నవదర్గ అలంకరణల్లో విద్యార్థినులు భాసిల్లి మెప్పించారు.పాఠశాల హెచ్ ఎం వై.స్టెఫీస్టార్ తొలుత పూజలు చేసి దసరా ఉత్సవ సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వై.ఫాతిమా మర్రెడ్డి మాట్లాడుతూ సంస్కృతీ ,సంప్రదాయాలు చారిత్రక సంపదలని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బాబు సూరిటీ భవిష్యత్ గ్యారంటీ

ఈపూరు మేజర్ న్యూస్: మండలంలోని కూచినపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ,బాబు తోనే నేను అనే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీ వస్తే జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి కరపత్రాలు పంచి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ అక్రమంగా ఆధారాలు లేకుండా బాబుని అరెస్టు చేయడం ఎంతో అమానుషమన్నారు. సాగునీరు అందక రైతులు ఎంతో ఇబ్బందులు పడుతుండగా సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా ఈ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రమ అరెస్టులు చేసి ఆనందం పొందుతున్నారని అన్నారు. జైల్లో బాబుకు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఊరు వాడ.. "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకం విజయవంతం: డా॥గోపిరెడ్డి



నరసరావుపేట (మేజర్ న్యూస్): పట్టణంలోని స్థానిక 22, 23, 24 వార్డులకు సంబంధించిన సచివాలయం ఆవరణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా??గోపిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి తరలివచ్చిన స్థానిక వార్డు ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విజుయవంతంగా కొనసాగుతోంది అని సంతోషం వ్యక్తం చేశారు,శిబిరాల్లో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నారని. డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది అని పేర్కొన్నారు, పట్టణల, గ్రామాలలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతముగా కొనసాగుతుందని,ఐదు దశల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సేవలు అందిస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు,ప్రతి కుటుంబాలను వైద్య బృందాలు కలిసి 7 రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారనీ. సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అందిస్తారు తెలిపారు, జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు కంటి వైద్య డాక్టర్ కూడా రావడం జరిగిందనీ, ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా పంపిణీ చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు,వార్డు ఇంచార్జు,మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వైద్య శాఖ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల నందు ముందస్తు దసరా ఉత్సవాలు




మాచర్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక నారాయణ స్కూలులో ముందస్తు దసరా. ఉత్సవాలను ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ దసరా బ్రహ్మోత్సవాల గురించి, దేవినవరాత్రుల గురించి వివరించారు. ఎజియం లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి విజయం సాధించిన గుర్తుగా జరుపుకుంటారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో (ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, ఎజియం లక్ష్మణ్ రెడ్డి, హుస్సేన్, కో- ఆర్డినేటర్స్ భద్రారెడ్డి, గౌసియ, చందన, పాఠశాల ఇన్చార్జు ఆంజనేయులు, ఉదయ లక్ష్మి, రిహని,కిరణ్ రాజ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, పాల్గోన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు దసరా సంబరాలు



మాచర్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలు ఘణంగా నిర్వహించారు. అమ్మవారి నవరాత్రుల సందర్భంగా రోజు వారి అలంకరణలో చిన్నారులు నవదుర్గలుగా అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తహీనత రాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

**మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చినఏసోబు, కమిషనర్ రమణబాబు**

మాచర్ల టౌన్ మేజర్‌న్యూస్: రక్తహీనత రాకుండా బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చినఏసోబు కమిషనర్ రమణబాబు సూచించారు. స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్లో బాలిక ఆరోగ్యం ప్రగతికి మార్గం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చినఏసోబు, కమీషనర్ ఇవి రమణబాబులు ముఖ్యఅతిధులుగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారాన్ని ప్రణాళిక ప్రకారం తీసుకోవాలన్నారు. ఐరన్ ఎక్కువగా లభించే గుడ్డు, పాలు, బెల్లంతో చేసిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఇతర జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంఇఓ వేముల నాగయ్య, హెచ్ఎం ఉషారాణి, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంలో హోమం, ప్రత్యేక పూజలు



మాచర్ల, మేజర్‌న్యూస్: స్థానిక రామప్ప దేవాలయంలో శుక్రవారం ఉదయం నుండి మాస శివరాత్రిని పురస్కరించుకుని హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, బిల్వ పత్రాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వర హోమం, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, శ్రీ పార్వతి పరమేశ్వరుల హోమం, శ్రీ లక్ష్మీనారాయణ హోమం, శ్రీ సరస్వతి బ్రహ్మదేవుని హోమం, శ్రీ మృత్యుంజయ హోమం, శ్రీ రుద్ర హోము, శ్రీ నవగ్రహముల హోమం, శ్రీ సుబ్రమణ్యేశ్వర హోమం,శ్రీ ఆంజనేయ స్వామి హోమ కార్యక్రమాలను అర్చకులు దీక్షితులు నిర్వహించారు. పూజలలో పాల్గొన్న, తదనంతరం హాజరైన భక్తులకు హోమ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు.

# గాయపడిన సైనికునికి రూ 45 వేలు ఆర్థిక సహాయం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గం చింతలపూడి గ్రామంలో క్రియా శీలక కార్యకర్త కంకట చక్రంరావు గత కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల య్యాయి. ఆయనకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యునికి వైద్య ఖర్చులు నిమిత్తం పార్టీ నుంచి 45 వేల రూపాయల చెక్కుని గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గురువారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వ రరావు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా రాజకీయ పార్టీలు చూసాం అందరు కూడా ప్రజల్ని ఏ విధంగా వాడుకో వాలని చూసేరే కానీ ప్రజలకు ఉపయోగపడిన వాళ్లు చాలా తక్కువ అన్నారు.జనసేన పార్టీ అనేది ప్రజల కోసం ఏర్పడినదే కానీ స్వార్థంగా అన్ని పార్టీల మాదిరిగా ఏర్పడిన పార్టీ కాదని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు ,మేకల రామయ్యయాదవ్, దేశంశెట్టి సూర్య, మండల అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, చింతలపూడి గ్రామ అధ్యక్షుడు సాయన్న ప్రభు సుధాకర్, పొన్నూరు మండల కమిటీ సభ్యులు తమ్మిర్చి సురేష్, వేముల నారాయణ, యకటి రామయ్య, షేక్ బుడే, చందు శివ కోటేశ్వరావు, కసుకర్రు గ్రామ అధ్యక్షుడు ఎలవర్తి వెంకటేశ్వరరావు, ఉప్పరపాలెం గ్రామ అధ్యక్షుడు గోవాడ మురళి, చింతలపూడి గ్రామ కమిటి సభ్యులు, చుండూరు మధు, శ్యామ్, గౌస్, గ్రామ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని కరపత్రాలు పంపిణీ

పొన్నూరు మేజర్ న్యూస్ : వామపక్ష పార్టీల పిలుపుమేరకు పొన్నూరు ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్య దర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు సర్దుబాటు పేరుతో గత సంవత్సరం 1400 కోట్లు భారం విద్యుత్ వాడకం దారులపై మోపిందన్నారు స్లాబులు మార్చి ప్రజల కళ్ళు కప్పి గత పది సంవ త్సరాల నుండి వాడుకున్న కరెంటుకు ప్రతినెల ప్రజలు బిల్లులు చెల్లించినప్పటికీ మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6000 కోట్ల భారం వేసారన్నారు గత నాలుగేళ్లలో 25 వేల కోట్ల విద్యుత్ బారాలను ప్రభుత్వం ప్రజల నెత్తిన మోపిందన్నారు ఈనెల బిల్లులో 2014 సంవత్స రంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్కు 20 పైసలు 2021 వ సంవత్సరం మే నెలలో వాడిన విద్యుత్ కు యూనిట్కు మరో 20 పైసలు 2023



ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటు యూనిట్కు 40 పైసలు మొత్తం కలిపి యూనిట్కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన గుడిబండ రాష్ట్ర ప్రభుత్వం మోపిందన్నారు ప్రజలపై భారాన్ని మోపటాన్ని నిరసిస్తూ ఈరోజు కరపత్రాలు పంపిణీ చేపట్టా మన్నారు. ప్రజలు జగన్ కు కరెంట్ షాక్ ఇచ్చి గద్దె దింపి ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు,విద్యుత్ ఛార్జీలు ప్రతినెల క్రమక్రమంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడబెల్కొని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని తెలిపారు.ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్తు ఇస్తామని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చి నమ్మకద్రో హం చేశారన్నారు చార్జీలు పెంపు ట్రూ ఆఫ్ చార్జీ లు సర్దుబాటు చార్జీలు విద్యుత్ సుంకం ఫిక్స్ చార్జీ లు కస్టమర్ చార్జీలు సర్ చార్జీలు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలనే ఆలో చన ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు రెండు కోట్ల విద్యుత్ వినియో గదారు లకు ప్రీపెయి డ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని అదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్ట్ను కట్ట కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరు గుతున్నాయని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీల విధా నము రద్దు చేయాలని సర్దుబాట్లు చార్జీలు వసూలు నిలిపివే యాలని స్మార్ట్ మీటర్లు విధానాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేశారు, రానున్న రోజుల్లో వామపక్షాలు ఇచ్చే పిలుపులో అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపినిచ్చారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్ర మంలో ఆరేటి సురేష్ దేవరకొండ శ్రీనివాసరావు షేక్ హనీప్ జంపని గోవిందరాజు పాల్గున్నారు.

# దసరా సమ్మర్ సెలవలలో హిందీ భాషను నేర్చుకోండి : ఏ శ్రీనివాస్



పొన్నూరు మేజర్ న్యూస్ : జాతీయ భాష హిందీ నేర్చుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ దేశ సమైక్యతకు కృషి చేయాలని బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపల్ ఏ శ్రీనివాస్ పేర్కొన్నారు బాపూజీ హిందీ విద్యాల యం రెండు దశాబ్దాలు పూర్తిచేసుకుని మూడవ దశాబ్దంలోకి అడుగు పెడుతు న్న సందర్భంగా ఆర్కే స్కూల్ పొన్నూరు ను ఆ శుక్రవారం సందర్శించుట జరిగినది. అక్కడ టీచర్స్ అందరూ 2024 ఫిబ్రవరి బ్యాచ్‌కి మేము అంద రము సహకరిస్తాము అని తెలియపరి చినారు. సరస్వతి స్కూల్ ప్రిన్సిపాల్ రాము దసరా సెలవుల్లో , ప్రతి సమ్మర్ సెలవుల్లో ప్రతి ఒక్కరు హిందీ మాట్లాడుట చదువుట రాయుట నేర్చుకొన వలసిందిగా తెలియపరిచి నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సెలవు దినాలలో హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా జాతీయతా భావాన్ని పెంపొం దించడంతోపాటు దేశ సమైక్యతకు తోడ్పాటు అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ హిందీ భాషాభివృద్ధికి సహకరిస్తున్న వారందరినీ అభినందనలు తెలియపరిచినారు.

# భారతీయ సినిమాకు ఒక జెండా ఎజెండా : సినీ దర్శకుడు దిలీప్ రాజా

తెనాలిరూరల్,మేజర్ న్యూస్: భారతీయ సినిమాను మోయడానికి ఒక జెండా అమలు చేయడానికి ఒక ఏజండ అవసరం వుందని మూవీ ఆర్టిస్ట్స్ అసోేసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 24 శాఖల యూనియన్ వ్యవస్థాపకుడు,సినీ దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. రూరల్ మండలం పెదరావూరు లోని ఫిలిమ్ స్టూడియోలో శుక్రవారం జరిగిన జాతీయ సినిమా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సినిమా నిర్మాణంలో పనిచేసే ప్రతిఒక్కరి ఇంటిపై సినిమా జెండాను ఎగరవేసే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని ఆయన పేర్కొన్నారు. రాజక యాలతో ఎంత మాత్రం సంబంధం లేకుండా సినిమా జెండాకు రూపకల్పన చేయాలని ఆయన సూచించారు.దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీతలు అలాగే సినిమా రంగానికి విశిష్ట సేవలు



అందించిన ప్రముఖులతో భారతీయ సినిమాకు జెండా రూపకల్పన చేయాలని ఆయన సినిమా కుటుంబ సభ్యులను కోరారు.వచ్చే ఏడాది జరిగే జాతీయ సినిమా దినోత్సవ వేడుకల్లో సినిమా జెండా సినిమా కుటుంబ సభ్యుల గృహాలపై ఎగిరేలా తగు చర్యలు తీసుకోవాలని దిలీప్ రాజా కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ మురుగన్ ను కోరినట్లు తెలిపారు.ఎన్నో యూనియన్ లకు జెండాలు వున్న నేపథ్యంలో భారతీయ సినిమాకు జెండా వుంటే తప్పేంటి అని ఆయన ప్రశ్నించారు.సినిమా చూసేవారికి వినోదం కావొచ్చు కానీ సినిమానే నమ్ముకున్నవారికి అదే జీవితం అని దిలీప్ రాజా వివరించారు.తాను ప్రతిపాదించిన సినిమా జెండా రూపకల్పన దిశగా దేశవ్యాప్తంగా సినీ పెద్దలు కార్యాచరణ పద్ధతిని అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సినీ కుటుంబ సభ్యులందరికి ఆయన జాతీయ సినిమా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఖాజీపేటలో మద్యం సేవించే స్థావరంపై తనిఖీ



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: బహిరంగం ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలుంటాయని తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. స్థానికులు సమాచారంతో రూరల్ మండలం కొలకలూరు గ్రామ ఖాజీపేట వద్ద శుక్రవారం రెగ్యులర్ గా మద్యం సేవించే స్థావరాన్ని పంచాయతీ, రెవిన్యూ, మహిళ పోలీసులతో తాలూకా ఎస్ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఖాజీపేట వద్ద రెగ్యులర్ గా మద్యం సేవిస్తున్నారని,మహిళలకు ఇబ్బంది కరంగా ఉండడంతో స్థానికుల నుంచి వచ్చిన సమాచారంతో సంఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు.మద్యం సేవించేందుకు ఏర్పాటు చేసుకున్న బల్లలను తీసివేశామని ఈ స్థలం వద్ద మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఎస్ఐ వెంట పంచాయతీ, రెవిన్యూ, మహిళ పోలీసులు ఉన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జక్కా శ్రీనివాస్ నియామకం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన రాష్ట్ర పార్టీ కమిటీలో పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ ను రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భగా జక్కా శ్రీనివాస్ మాట్లా డుతూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో అవకాశం కలగటం తన అదృష్టం అని, అందుకు కారణమైన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అన్నిరకాలుగా సహకారం అందిస్తున్న పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ రాష్ట్ర పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు మరింత ఉత్సాహంగా పనిచేస్తానని జక్కా శ్రీనివాస్ తెలియజేశారు.

## నారా లోకేష్ ఆర్థిక సాయం



మంగళగిరి మేజర్ న్యూస్: రెండు కిడ్నీలు పాడైపోయి వైద్య సాయానికి ఎదురుచూస్తున్న చిన్నారి శృంగారపాటి అభినవ్ సుమంత్ కు నారాలోకేష్ , గ్రామ టీడీపీ నాయకులు 60, వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అభినవ్ కుటుంబ సభ్యులకు శుక్రవారం అందచేశారు. మంగళగిరి మండలం, పెద వడ్లపూడి గ్రామం, ఎల్ఐసీ కాలనీ కి చెందిన శృంగారపాటి అభినవ్ సుమంత్ 4వ తరగతి చదువుతున్నారు. తల్లితండ్రులు విజయ్ కుమార్, అనిలా లు రైతు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా 9 సంవత్సరాల శృంగారపాటి అభినవ్ సుమంత్ రెండు కిడ్నీ లు పాడై పోయి, వైద్య సాయానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. శృంగారపాటి అభినవ్ సుమంత్ వైద్య ఖర్చులకు అండగా నిలిచేలా నారా లోకేష్ మరియు గ్రామ టీడీపీ నాయకులు 60 వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని అభినవ్ సుమంత్ కుటుంబ సభ్యులకు గ్రామ టీడీపీ నాయకులు అందజేశారు. ఈ సాయం అందజేసిన వారిలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, అన్నే చంద్రశేఖర్, కటారి సాంబయ్య, శృంగారపాటి రాజశేఖర్, అన్నే నందకిషోర్, కాకర్లమూడి సారంగపాణి, జాలాది సందీప్, కట్ట దుర్గారావు, శానం రఘు, కటారి అనిల్, కటారి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకుంటున్న సీఎం జగన్

### నియోజకవర్గ ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్ చెప్పారు మేడికొండూరు మండలం పేరేచర్ల జడ్పీ హైస్కూల్లో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండ కుల మత ప్రాంతాలకు అతీతంగా అమలు చేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు ఆరోగ్యం సంక్షేమం విషయానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఎవరైతే అనారోగ్యంతో ఉన్నారో వారిని గుర్తించి వారికి నిపుణులైన వైద్యుల చేత వైద్య సహాయాన్ని చేస్తున్నారని తెలిపారు మెరుగైన వైద్యం కోసం పెద్ద వైద్యశాలలకు తరలిస్తు న్నారని చెప్పారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు కల్పించారని చెప్పారు చిన్ననాటి నుండి ఇంగ్లీష్ విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టారని వెల్లడించారు ఎన్ని అడ్డంకులు వచ్చినా అనుకున్నది సాధించారని తెలిపారు దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు మధ్యవర్తి అనేవారు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదును జమ చేస్తున్నారని వెల్లడించారు ఇటువంటి ముఖ్యమంత్రి నీ తిరిగి గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు ఆయనను మరలా గెలిపించుకుంటే సంక్షేమం ఆసరా మనకు లభిస్తుందని చెప్పారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపును సందర్శించారు తాను కూడా బీపీ చెక్ అప్ చేయించుకున్నారు పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్న జడ్పీటిసి కందుల సిద్దయ్య ఎంపీటీసీ ఎం శ్రీనివాసరావు పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లూరు వంశీకృష్ణ జెసిఎస్ కన్వీనర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు త్వరగా బయటికి రావాలని టీడీపీ నేతల ప్రత్యేక ప్రార్థనలు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ పొన్నూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద గల జండా చెట్టు వద్ద చంద్రబాబు త్వరగా బయటికి రావాలని ఆయన ఆరోగ్యం బాగుండి క్షేమంగా ఉండాలని శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేయటం అన్యాయ మన్నారు. క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి విధంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు ను తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కోలుకునే వరకూ ఆస్పత్రిలో ఉంచాలని. నిపుణుల బృందంతో నిత్యం పర్యవేక్షణ ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజుఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, జాగర్ల మూడి సుధీర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, జానీ, శిలార్ బాషా, ఇస్మాయిల్, కరీముల్లా బాజీ, బాజీ సాహెబ్, లాడెన్, బొర్రు రామారావు, మాజీదా, రషీద్, గరిగంటి సాయిబాబు, సముద్రాల ఆశీర్వాదం, నిమ్మగడ్డ ధర్మారావు, తోటకూర నరేష్, వీరయ్య, అబ్బయ్య, వెంకటేష్, రత్నకు మారి, అనిశెట్టి వీరబాబు, తమ్మనం రవి, మల్లంపాటి వాసు, చిల్కా రవిపాల్గొన్నారు.

# సాగునీరు అందక ఆలో లక్ష్మణ అంటూ విలపిస్తున్న నియోజకవర్గ రైతులు

### సుద్దపల్లి, శలపాడులోఎండిపోతున్న పంటపొలాలనుపరిశీలించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్





పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సంక్షేమ పథకాల్లో ఏ విధమైన దోపిడీ చేయాలో అనే విషయంపై ఉన్న శ్రద్ధ రైతులకు సకాలంలో నీరు అందించడంలో లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. శుక్రవారం చేబ్రోలు మండలం సుద్దపల్లి, శలపాడు గ్రామాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అపారమైన అధికారాన్ని కట్టబెడితే... అధికారాన్ని అడ్డుపెట్టుకొని సొంత మేలు చేసుకుంటున్నాడే తప్ప ప్రజలకు, రైతులకు చేసిన మేలు ఏమీ లేదని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రచారం తప్ప ఆచరణలో ఏ పని జరగలేదని పొలాలు ఇలా నీళ్లు లేక ఎండిపోవడం అని వ్యక్తం చేశారు. వ్యవసాయం గురించి, రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి సీఎం నుండి స్థానిక శాసనసభ్యుల వరకు ఎవరికీ శ్రద్ధ లేకపోవడం మనం చేసుకున్న దౌర్భాగ్యం అని విమర్శించారు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కట్టి నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చి సహకరిస్తే నేడు వైకాపా ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎందుకు నీళ్ళు ఇవ్వడం లేదో ఈ వైకాపా ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేయాల్సిన అధికారులు సైతం రైతులు నీళ్ల గురించి అడిగితే... ఉన్నత అధికారులు విడుదల చేయనిదే మేంమాత్రం ఏం చేస్తామని చేతులు దులుపుకోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. సుద్దపల్లి, శలపాడు గ్రామాల పరిధిలో వేల ఎకరాలలో సాగుచేసిన పంటలకు సకాలంలో నీరు అందక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూస్తుంటే ఆవేదన కలుగుతుం దన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పంట పొలాలకు సాగు నీరు అందించక పోతే కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ, నారాకోడూరు మాజీ ఎంపీటీసీ బండ్లమూడి జ్యోతి కుమార్, శ్రీరంగపురం మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గైరబోయిన బసవ శివశంకర్రావు, సుద్దపల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, శలపాడు పార్టీ ప్రెసిడెంట్ మోర్లా నాగేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉయ్యూరు నాగరాజు నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి తాటి శంకర్, వెజెండ్ల గ్రామ పార్టీ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం, మండల కమిటీ కార్యనిర్వణ కార్యదర్శి మట్టుపల్లి శివయ్య, మండల రైతు కమిటీ కార్యనిర్వణ కార్యదర్శి కంకణాల ఎలమంద, పరిస శ్రీనివాసరావు, శలపాడు గ్రామ మాజీ నీటి సంఘం అధ్యక్షులు రామినేని రామారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో జగనన్నకు చెబుదాం

### పాల్గొన్న కలెక్టర్, జెసి, కమిషనర్. సమస్యలపై 60 దరఖాస్తులు





మంగళగిరి మేజర్ న్యూస్: ప్రజల నుండి అందిన ఫిర్యాదులను మరింత మెరుగ్గా పరిష్కరించేందుకు వీలుగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.?శుక్రవారం మంగళగిరి లోని రాయల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , డిప్యూటీ కలెక్టర్ ( ట్రైనీ) కే.స్వాతి, యంటీయంసీ కమిషనర్ శారదా దేవి లతోకలసిపాల్గొన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మండల ప్రజలు 60 దరఖాస్తులను అందించారు. దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని, వాటిని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సహేతుకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల నుండి అందుతున్న సమస్యలను పూర్తి స్థాయిలో అధికారులందరు పరిష్కరిస్తారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇంతకు ముందు స్పందన కార్యక్రమం ప్రారంభించి ప్రతి సచివాలయంలో ప్రతి రోజు 3 గంటల నుండి 5 గంటల వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతున్నదని, అదే విధంగా ప్రతి సోమవారం మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ప్రజల సమస్యలను అధికారులు అందరూ పరిష్కరించేందుకు 1902 కాల్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని , ఈ నెంబర్ కు కాల్ చేస్తే జిల్లా కలెక్టర్ కు అర్జీ అందుతుందని, దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో జిల్లా, డివిజన , మండల స్థాయి అధికారులందరు కూడా ప్రతి బుధవారం, శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండలాలలో నిర్వహించడం జరుగుతుందని, ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతున్నందున వారంలో ఒక రోజు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మండల, మున్సిపల్ స్థాయిలలో, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చిన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలక్టరేట్లో కంట్రోల్ వింగ్, ఆడిట్ వింగ్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొన్ని మండలాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ రోజు మంగళగిరి మండలంలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి అధికారులందరు పాల్గొని అందిన అర్జీలను ఇక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. కొన్ని సమస్యలు ఫీల్డ్ లో పరిష్కరించేవి వున్నాయని, వాటిని కార్యక్రమం అనంతరం జిల్లా స్థాయి అధికారులు వెళ్ళి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే కొన్ని సివిల్ వివాదాలు వున్నా యని, మండలాలకు సంబంధించి వివాదాలను తహాశీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో పిటీషనర్లతో మాట్లాడి పరిష్కరించేలా చూడాల న్నారు. డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఆర్ డి , పోలీస్ అధికారులు, జిల్లా స్థాయిలో కలెక్టర్, ఎస్పీ లతో కలసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిగిలిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళతామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏ.డి రవీంద్ర బాబు, పంచాయితీ రాజ ఎస్.ఇ సురేష్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఇ బ్రహ్మయ్య, డిపిఓ కేశవ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ శాఖ డీడీ మధుసూధన రావు, డి యం అండ్ హెచ్ ఓ డా. శ్రావణ బాబు , డీటీసి షేక్. ఖరీమ్, పశు సంవర్ధక శాఖ జేడి వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ యం. ఉమాదేవి , బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ , చేనేత జౌళి శాఖ ఏ.డి వనజ, సమగ్ర శిక్ష ఏపియం విజయలక్ష్మీ, డిఈఓ శైలజ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి సువార్త, సీడీపిఓ మంగళగిరి ఏ. సులోచన, యంటీయంసీ అడిషనల్ కమిషనర్ హేమమాలిని అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి రావు, మంగళగిరి తహాశీల్దార్ రాంప్రసాద్, జిల్లా అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో మెరిసిన వివేక స్కూల్ విద్యార్థులు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : తెనాలి ఏఎస్ఎన్ స్టేడియంలో ఈనెల 11 వ తేదీన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ జిల్లా సెలక్షన్ పోటీలలో స్థానిక వివేకా జూనియర్ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతున్న మైలా తేజస్విని అండర్ 17 క్యాటగిరీ విభాగంలో పోటీ పడి తన అసమాన ప్రతిభను చాటుకుంది. శుక్రవారం వివేక హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో మైల తేజస్వినినీ పొన్నూరు, బాపట్ల వివేక విద్య సంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్ బాబు సన్మానించి ప్రత్యేకంగా అభినంది ంచారు. ఇందులో వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ రెండు విభాగాలలో తేజస్విని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడి స్టేట్ మీట్ కు అర్హత సాధించింది. అలాగే డిసెం బర్లో జరగబోవు సౌత్ ఇండియన్ స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ కూడా మైల తేజస్విని అర్హత సాధించింది. పవర్ లిఫ్టింగ్ నందు 110 కేజీ స్క్వాడ్ , 45 కేజీ బెంచ్ ప్రెస్ , 120 కేజీ డెడ్ వెయిట్ మొత్తం 275కేజెస్ లిఫ్ట్ చేయగా, వెయిట్ లిఫ్ నందు 47 కేజీ స్నాచ్, 52 కేజీ కీన్ అండ్ జర్క్ మొత్తం 99 కేజీలు లిఫ్ట్ చేసింది. తేజస్విని కేవలం వెయిట్ లిఫ్టింగ్ తో పాటు బాక్సింగ్ లో కూడా పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకుని కళాశాలకే గర్వకారణంగా నిలిచింది. 7 వ తేదీన జరిగిన చిలకలూరిపేట ఏఎంజీ స్కూల్ ఆవరణలో జరిగిన అండర్ 17 బాలిక విభాగంలో 76 కేజీలు విభాగం నందు ప్రథమ స్థానం సాధించి స్టేట్ మీట్ కు ఎంపికైంది. అలాగే బాక్సింగ్ పోటీలలో వివేకా హై స్కూల్ నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న పసుపులేటి భరత్ 44 కేజీ కేటగిరి నందు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి స్టేట్ మీట్ కి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో శ్రీ ఉప్పల సుకుమార్ బాబు విజేతలిద్దరికీ మెడల్ ట్రోఫీలతో పాటు ప్రోత్సాహక నగదు బహుమతిని కూడా అందించి అభినందించారు. ఉప్పల సుకుమార్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా వారి సత్తాని చాటుకునే విధంగా పోటీ పడాలి అని అన్నారు. ప్రతిభగల ఇలాంటి విద్యార్థులను వివేకా విద్యాసంస్థలు ఎప్పుడు ప్రోత్సహిస్తాయని అన్నారు. గతంలో తమ విద్యార్థులు స్టేట్ లెవెల్ లో చెస్ ఛాంపియన్ షిప్ అలానే గత సంవత్సరం తమ విద్యార్థి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్నేషనల్ స్థాయిలో నిలబడటం కూడా గుర్తు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ బోసు, హైస్కూల్ ఇన్చార్జి సుబ్బారావు, పి ఈ టి శ్రీనివాస రావు , విద్యార్థినీ విద్యార్థులు , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖేల్ ఇండియాలో వెల్లలూరు దివ్యాంగ విద్యార్థుల ప్రతిభ



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఖేల్ ఇండియా నిర్వహించిన ఆటల పోటీల్లో వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వెల్లలూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు జి పవన్ కుమార్ జావలిన్ త్రో లో ప్రథమ స్థానం కైవసం చేసుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. అలాగే పి ఢిల్లీ పావని బాలికల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి వన్నెతెచ్చారు. వై రేవంత్ బాబు సాఫ్ట్బాల్ ఆటలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నాడు. టి ప్రణవ్ బాలుర పరుగుపందెంలో ద్వితీయ బహుమతి పొందాడు. శుక్రవారం పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని తాళ్లూరి శ్రీవాణి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమేష్, సీనియర్ ఉపాధ్యాయుడు, ఎం ఎం కుద్దుస్, ఫిజికల్ డైరెక్టర్ సరళాదేవి లతోపాటు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విజేతలతో పాటు టి.శ్రీవాణిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్నారైలో అవగాహన సదస్సు

మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి ఎన్నారై జనరల్ హాస్పిటల్ సర్జికల్ స్కిల్ ల్యాబ్లో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ , క్రిటికల్ కేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సెప్సిస్ – ఇన్ఫెక్షన్లు మీద అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. క్రిటికల్ కేర్ వైద్యులు మాట్లాడుతూ క్రిములు మూలంగా అనేక ఇన్ఫెక్షన్లు వస్తాయని, రోగనిరోధక శక్తిని బట్టి దాని తీవ్రత ఉంటుందని అన్నారు. బ్లడ్ ఇన్ఫెక్షన్లు ప్రాణాంతకంగా మారుతాయని, ఖచ్చితంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.చేతులు శుభ్రంగా కడుక్కోనే విధానాన్ని



పాట ద్వారా, చిత్ర ప్రదర్శన ద్వారా చేసి చూపించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్



శివప్రభోద్, డాక్టర్ అరిఫ్ పాషా, ఐఎస్సీసీఎం నుండి డాక్టర్ శ్రీలక్ష్మీ,డాక్టర్ వినతి, డాక్టర్ ధర్మేంద్ర, డాక్టర్ వీరబాబు,డాక్టర్ వేణు పాల్గొన్నారు.

# మారుతీ నగర్లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు

గుంటూరు కల్చరల్ , మేజర్ న్యూస్ : స్థానిక మారుతి నగర్ లోని శ్రీ కంచి కామకోటి పీఠ శ్రీ మారుతీ దేవాలయ ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేయడమైనదని ఆలయ పాలకమండలి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాలలో భాగంగా నిత్యము గో పూజలు, బాల పూజలు, సువాసిని పూజలు నిత్య చండీ మహావిద్య పారాయణలు ఉంటాయని తెలిపారు.సామూహిక బాల పూజలు సామూహిక సువాసిని పూజలు వేద సభ అమ్మవారికి నిత్యము ఉదయం సాయంత్రం సహస్ర నామార్చనలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గంబిరానంద భారతి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమములను ప్రారంభించనున్నారని తెలిపారు.నవరాత్రుల తొమ్మిది రోజులలో మూలా నక్షత్రం (20వ తేదీ) శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 17,21తేదీల్లో మహిళలచే సామూహిక కుంకుమార్చనలు ఉంటాయని పేర్కొన్నారు.అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొనాలని సాయంత్రం 8 గంటలకు హారతులు తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆలయ పాలకమండలి తెలిపింది.

# కరెంటు సర్దుబాటు పేరుతో పేద ప్రజలపై రూ 1400 కోట్లు అదనపు భారం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : వామపక్ష పార్టీల ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం పొన్నూరు ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు సర్దుబాటు పేరుతో గత సంవత్సరం 1400 కోట్లు రూపాయలు భారం విద్యుత్ వాడకం దారులపై మోపిందన్నారు. స్లాబులు మార్చి ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల నుండి వాడుకున్న కరెంటుకు ప్రతినెల ప్రజలు బిల్లులు చెల్లించినప్పటికీ మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6000 కోట్ల రూపాయల భారం వేసారన్నారు. గత నాలుగేళ్లలో 25 వేల కోట్ల విద్యుత్ భారం ప్రభుత్వం ప్రజల నెత్తిన మోపిందన్నారు .ఈనెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెం టుకు మళ్ళీ యూనిట్ కు 20 పైసలు చొప్పున 2021 వ సంవత్సరం మే నెలలో వాడిన విద్యుత్ కు యూనిట్ కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటు యూనిట్కు 40 పైసలు, మొత్తం కలిపి యూనిట్కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన గుది బండ రాష్ట్ర ప్రభుత్వం మోపిందన్నారు. ప్రజలపై భారాన్ని మోపటాన్ని నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేపట్టామన్నారు. ప్రజలు జగన్ కు కరెంట్ షాక్ ఇచ్చి గద్దె దింపి ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు, విద్యుత్ ఛార్జీలు ప్రతినెల క్రమక్రమంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పలుక్కొని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్తు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారన్నారు .చార్జీలు పెంపు ట్రూ ఆఫ్ చార్జీలు సర్దుబాటు చార్జీలు విద్యుత్ సుంకం ఫిక్స్ చార్జీలు కస్టమర్ చార్జీలు సర్ చార్జీలు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలనే ఆలోచన ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని అదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్ట్ ను కట్ట కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలని సర్దుబాట్లు చార్జీలు వసూలు నిలిపివేయాలని స్మార్ట్ మీటర్లు విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో వామపక్షాలు ఇచ్చే పిలుపులో అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరేటి సురేష్, దేవరకొండ శ్రీనివాసరావు, షేక్ హనీఫ్, జంపని గోవిందరాజు తదితరులు పాల్గున్నారు.

# శోభాయమానంగా దసరా నవరాత్రుల ఉత్సవ ఏర్పాట్లు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక గంటలమ్మ చెట్టు వీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో అధ్యక్షులు కొత్తూరి వెంకట నరసింహారావు నేతృత్వంలో శుక్రవారం జరిగిన పాత్రికేయ సమావేశంలో కార్యక్రమ వివరాల కర పత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొత్తూరి మాట్లాడుతూ వరప్రదాయనిగా 161 సంవత్సరాల నుంచి భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం నుంచి 23 సోమవారం వరకు శ్రీ దేవీ నవరాత్రులు శోభాయమానంగా జరుగుతాయని తెలిపారు.దాతలు,సభ్యుల సహకారంతో తొమ్మిది రోజులు వినూత్న రీతిలో కార్యక్రమాలు జరిగేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.ఆలయంలో జరిగే చండీ హోమంలో కమిటీ సభ్యులు సామూహికంగా పాల్గొనేలా ఈ ఏడాది నూతన ఆలోచనకు శ్రీకారం చుట్టామన్నారు.విజయ దశమి రోజున వివిధ రాష్ట్రాల కళాకారుల విన్యాసాలతో పురవీధుల్లో అమ్మవారి శోభాయాత్ర జరుగుతుందన్నారు. నవరాత్రుల్లో శాశ్వత ఉభయ దాతలు ఏ రోజునైనా అమ్మవారి పూజలకు హాజరు కావొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాతులూరి ప్రకాశరావు,ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కటకం శివాంజనేయ శాస్త్రి,కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్,కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీనివాసరావు, డోగిపర్తి సుజాత, చీతిరాల వెంకట పుల్లారావు,రమేష్ బాబు, మల్లిఖార్జునరావు, రామ్ ప్రసాద్,అయ్యప్ప, దేవస్థాన పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఉక్కుసత్యాగ్రహం సినిమా లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జంగా

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: విశాఖ ఉక్కు పరిరక్షణ నినాదంతో నూతనంగా నిర్మించిన ఉక్కు సత్యాగ్రహం చిత్రం లోగో ఆవిష్కరణ కార్యక్రమం హొటల్ గీతా రెసిడెన్సీలో శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, దర్శకులు, నిర్మాత సత్యారెడ్డి, గాయకులు రమణ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. విశాఖ ఉక్కు పోరాట చరిత్ర, విశాఖ ఉక్కు పరిరక్షణ నేపథ్యంలో ఉప్పు సత్యాగ్రహం చిత్రం నిర్మించడం జరిగిందని వారు వెల్లడించారు. అదేవిధంగా ఈ సినిమాలో నటించడం తోపాటు రెండు పాటలను కూడా యుద్ధ నౌక ప్రజా గాయకులు గద్దర్ రచించడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ లో ఉక్కు సత్యాగ్రహం చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.సినిమా విడుదల టైంలో మహా గాయకుడు గద్దర్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.అన్ని వర్గాలను ప్రత్యేకంగా ఈ చిత్రం ఆకర్షించడం జరుగుతుందని చెప్పారు. తప్పనిసరిగా ప్రేక్షకులంతా సినిమాని ఆదరించాలని సూచించారు.



**APPSC, TSPSC Group1-2, JL, DL Practice Bits**

## ప్రాచీన, మధ్యయుగ భారతదేశ చరిత్ర

# మౌర్యుల కాలంలో చెత్తపన్నుని చెల్లించినది ఎవరు..?

**1. రుగ్వేదంలో 'జన' కు సంబంధించి సరైనదేది?**
1. 'జన' అనగా కులపతి
2. జనపదం ఎక్కువసార్లు వాడబడింది
3. జన మాత్రమే ఉపయోగించబడినది
4. జన అనేది ఒక పాలనా విభాగం
ఎ. పై నాలుగింటిలో ఏవేనీ రెండు ఆప్షన్స్ నిజం
బి. ఏదేని ఒక ఆప్షన్ నిజం
సి. మూడు ఆప్షన్స్ నిజం
డి. నాలుగు ఆప్షన్స్ నిజం కాదు

**2. మగధ రాజ్యానికి మొట్టమొదటి రాజధాని ఏది?**
ఎ. రాజగృహం బి. గిరిరాజపురం
సి. వైశాలి డి. పాటలీపుత్రం

**3. పదహారు మహాజనపదాలలో ఎన్ని జనపదాలు గణతంత్రాలు?**
ఎ. రెండు బి. నాలుగు
సి. ఐదు డి. ఆరు

**4. జాతక మాల రచనల సముదాయం ఎవరిది?**
ఎ. ఆర్యసూర్యుడు రాసాడు
బి. ఇవి బౌద్ధ గ్రంధాలు
సి. అభిదమ్మ పీఠికల గురించి చెప్పాయి
డి. అశ్వఘోష రాసెను.

**5. దక్షిణ భారతదేశంలో రాయబడిన మొదటి రాజనీతి గ్రంథం?**
ఎ. కౌటిల్య అర్ధ శాస్త్రం
బి. నాగార్జునుడి సుహృల్లేఖ
సి. కమండపుని నీతిసారం
డి. గుణాఢ్య బృహత్కథ

**6. సృష్టిలోని ప్రతి అణువణువులో దేవుడున్నాడు అని చెప్పినది?**
ఎ. శంకరాచార్య బి. రామానుజాచార్య
సి. మధ్వాచార్య డి. నింబార్క

**7. కబీర్ గేయాలు, పాటలు, పదాలు ఏ భాషల్లో రాసి చెప్పబడి ఉన్నాయి?**
1. రాజస్థాని, పంజాబి 2. అవధి, ఖడీబోలి
3. వ్రజ 4. పూరభి
ఎ. పై నాలుగు ఆప్షన్స్‌లో ఏవేని రెండు నిజం
బి. ఏవేని ఒకటి నిజం
సి. ఏవేని మూడు నిజం
డి. నాలుగూ నిజం

**8. కబీర్ పద్యాలను ఏమని పిలుస్తారు?**
ఎ. బీజక్‌లు బి. దోహాలు
సి. కబీర్ పాంథీలు డి. అధ్యాయాలు

**9. భక్తిమత ఉద్యమానికి చెందిన వల్లభాచార్యుడి కుమార్తె లక్ష్మిని వివాహమాడిన మరో భక్తిమతవేత్త ఎవరు?**
ఎ. మధ్వాచారి బి. చైతన్య
సి. రామానుజ డి. గోవింద

**10. భక్తిమత ఉద్యమపు రాణి మీరాబాయి ఏ శతాబ్దికి చెందినది?**
ఎ. 14 బి. 15
సి. 13 డి. 11

**11. జైనమతానికి చెందిన వర్ధమాన మహావీరుడు తన బోధనలను ఏ భాషలో చేయడం జరిగింది?**
ఎ. సంస్కృతం బి. అర్ధమాగధి
సి. మాగధి డి. శూరశేని

**12. వర్ధమాన మహావీరుడి పేరును గురించి పేర్కొన్న పాళీభాషకు చెందిన బౌద్ధ మత సాహిత్యంలోని పేరేది?**
ఎ. నిగమనాధనాతపుట్ట బి. వర్ధమాన
సి. వెసవీయ డి. విదేహపుత్త

**13. యాపనీయ పేరున్న మతశాఖ ఏ మతం లోనిది?**
ఎ. జైనం బి. బౌద్ధం
సి. శైవం డి. వైష్ణవిజం

**14. ప్రాచీన జైన సాహిత్యంలో భాగంగా లేనిది ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. థేరిగాధ బి. అచరంగసూత్ర
సి. సూత్ర కృతంగ డి. బృహత్‌కల్పసూత్ర

**15. మహాయాన బౌద్ధ గ్రంథాలలో ముఖ్యమయిన బోధిసత్వుడు 'అవలోకితేశ్వరుడు'ని ఇలా కూడా పిలుస్తారు?**
ఎ. వజ్రపాణి బి. మంజుశ్రీ
సి. పద్మపాణి డి. మైత్రేయ

**16. ఈ క్రింది వారిలో ఒకరు మిగిలిన ముగ్గురికి సమకాలికులు కాదు**
ఎ. బింబిసార బి. గౌతమబుద్ధ
సి. మిళింద డి. ప్రసేనజిత్

**17. బౌద్ధ, జైన, హిందు దేవ గణాలకు చెందిన చెక్కబడిన మానవ నిర్మిత గుహలు ఏవి?**
ఎ. అజంతా బి. ఎల్లోరా
సి. ఎలిఫెంటా డి. కార్లే

**18. 'అనేకనంతావాద' ఇది ఏ మతానికి చెందిన శాఖ?**
ఎ. జైనం బి. బౌద్ధం
సి. శైవం డి. వైష్ణవం

**19. జైన మతానికి సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యానాలు లేదా వ్యాఖ్యానంలలో ఏది నిజం?**
1. జిన అనే పదం నుండి జైనం అనే పదం వచ్చింది.
2. జిన అనగా అపరిమితమయిన జ్ఞానం
ఎ. ఒకటి బి. రెండు
సి. ఒకటి మరియు రెండు
డి. ఒకటి నిజం కాకపోతే రెండవది నిజం




**20. జైనమత వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది స్టేట్‌మెంట్ లేదా స్టేట్‌మెంట్‌లలో నిజం అయినది?**
1. శ్వేతాంబర జైనం ఉత్తర భారతాన విస్తరించింది.
2. దిగంబర జైనం దక్షిణపథాన విస్తరించినది.
ఎ. ఒకటి బి. రెండు
సి. 1 మరియు 2
డి. ఒకటి నిజం కాకపోతే రెండోది నిజం

**21. జైనమత వాస్తు శిల్పకళ జతలను గమనించండి**
1. హతీగుంఫా - ఒరిస్సా
2. దిల్వార - రాజస్థాన్
3. గోమటేశ్వర - కర్ణాటక
4. ముక్తగిరి - మహారాష్ట్ర
పై వానిలో సరియైన జతలను గుర్తించండి
ఎ. 1, 2 మరియు 3 బి. 2, 3 మరియు 4
సి. 1,3 మరియు 4 డి. 1,2,3,4

**22. మౌర్యుల చరిత్ర గురించి తెలుసుకోవటానికి అతిముఖ్యమయిన ఆధారం ఏది?**
ఎ. ముద్రారాక్షసం బి. నేచురల్ హిస్టరి
సి. దేవీచంద్ర గుప్తం డి. అర్ధశాస్త్రం

**23. ఈ క్రింది వారిలో అలెగ్జాండర్‌కి సమకాలీనం అయినవారు ఎవరు?**
ఎ. చంద్రగుప్త మౌర్య బి. పుష్యమిత్రశుంగ
సి. బింబిసార డి. అశోక

**24. ఎంతమంది సభ్యుల బృందం మౌర్యుల పాటలీపుత్ర నగరాన్ని పాలించింది?**
ఎ. 20 బి. 30
సి. 40 డి. 50

**25. మౌర్యుల పాలనా విభాగంలోని 'సమప'ని ప్రస్తుతం ఏ ప్రాంతమో గుర్తించండి?**
ఎ. గిర్నార్ బి. ధౌళి
సి. బ్రహ్మగిరి డి. జౌగాడ్

**26. అశోకుడి కాలంలో గ్రీకుల పాలనలో కల రాష్ట్రం పేరేది? దీనికి అశోకుడు అనుమతి కూడా ఇచ్చాడు.**
ఎ. సువర్ణగిరి బి. సమతట
సి. సౌరాష్ట్ర డి. శ్రావణబెల్గొళ

**27. మౌర్యుల కాలంలో గుజరాత్‌లోని సౌరాష్ట్రని పాలించిన పాలకుడి పేరు?**
ఎ. సువిక్ష బి. పుష్యగుప్త
సి. రాధాగుప్త డి. షాతుషాస్స

**28. ప్రజలందరూ నా కన్న బిడ్డలే అని అశోకుడు చెప్పిన శాసనం ఏది?**
ఎ. అహ్రావర చిన్న శిలాశాసనం
బి. ఏడవ రాతి శాసనం
సి. బబ్రు స్థంభ శాసనం
డి. కళింగ ప్రత్యేక శిలా శాసనం

**29. అశోకుడి బౌద్ధానికి చెందిన బుద్ధ దమ్మ సంఘ అనే త్రిరత్నాలను ప్రస్తావించిన శాసనం?**
ఎ. రాతి శాసనం మూడు
బి. ఏడవరాతి శాసనం సి. 13వ శిలాశాసనం
డి. బబ్రు చిన్న శిలాశాసనం

**30. అశోకుడి శాసనాలలో పేర్కొనబడిన 'తురామయ' ఏ దేశానికి చెందిన చక్రవర్తి?**
ఎ. ఆఫ్ఘనిస్తాన్ బి. ఈజిప్టు
సి. మెసపటోమియా డి. సిరియా

**31. మౌర్యుల కాలంలో చలామణిలో ఉన్న కరెన్సీ ఏది?**
ఎ. ఫణ బి. తోల సి. కకాని డి. దినర్

**32. ప్రాచీన భారతదేశంలో ఏ లిపి కుడి నుండి ఎడమకి రాయబడింది?**
ఎ. ఖరోష్టి బి. బ్రహ్మి
సి. పాళి డి. ప్రాకృతం

**33. ఘనమయిన మౌర్య సామ్రాజ్యం క్రమేపి పతనావస్థకి కారణం ఏది?**
ఎ. బలహీన వారసులు
బి. అశోక ధమ్మ విధానం
సి. అశోకుడు సరిహద్దు రాజ్యాల పట్ల దమ్మ విధానంలో భాగంగా స్నేహంగా వ్యవహరించడం
డి. పైవేవీ కావు

**34. ప్రాచీన భారతీయ వర్తక మార్గం అయిన దక్షిణాపథం వేనితో కలపబడి ఉన్నది?**
ఎ. అజంతా నుండి గోల్కొండ
బి. ఎల్లోరా నుండి ముజిరిస్
సి. అజంతా నుండి అరికమేడు
డి. అజంతా నుండి పాటలీపుత్ర

**35. బౌద్ధమతానికి కాన్స్టంటైన్‌గా పిలవబడిన భారతీయ రాజు**
ఎ. చంద్రగుప్త మౌర్య బి. అశోక
సి. హర్షుడు డి. కనిష్క

**36. అశోకుని సామ్రాజ్యంలోని ఈ క్రింది పాలనా విభాగాలను దక్షిణం నుండి ఉత్తరాదికి అమర్చుము**
1. తోసలి 2. తక్షశిల 3. సువర్ణగిరి
ఎ. 1,2,3 బి. 2,1,3
సి. 3,2,1 డి. 3,1,2

**37. ఈ క్రింది స్టేట్‌మెంట్‌లను గమనించి సరైనది గుర్తించుము**
1. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు అశోకుడు. దీనిని అతను చాణక్యుడి ద్వారా సాధించెను.
2. అర్ధశాస్త్రంలో 15 ఛాప్టర్స్ ఉన్నాయి.
3. మెగస్తనీస్ రాసిన ఇండికా గ్రంథం మౌర్యుల కాలంలో వడ్డీ వ్యాపారం లేదని పేర్కొన్నది.
ఎ. 1 మరియు 3 బి. 2 మరియు 3
సి. 1 మరియు 2 డి. ఇవేవీ కావు

**38. ప్రాచీన భారతదేశంలో స్టేట్‌క్రాఫ్ట్ అనగా?**
ఎ. రాష్ట్రీయంగా పంటలు
బి. కుండల తయారీ
సి. బట్టల తయారీ
డి. పరిపాలనకు చెందిన పదం

**39. చైత్య అనగా**
ఎ. ఒక రహస్య వార్త
బి. ఒక రహస్య వస్తువు సి. ఒక పవిత్ర పక్షి
డి. ఒక పవిత్ర ప్రదేశం

**40. ధర్మకి చెందిన ప్రాకృత భాషాపదం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ధమార బి. ధమ్
సి. ధమ్మ డి. ధామ

**41. ఈ క్రింది ప్రదేశాలలో మౌర్యుల స్థంభశాసనం బయటపడింది.**
ఎ. రాంపూర్వ బి. బదియా
సి. శంకార డి. కురి

**42. భారతదేశంలో బంగారు నాణేలు జారీ చేసిన మొట్టమొదటి ఇండో-గ్రీకు రాజు**
ఎ. కుజల బి. మీనాండర్
సి. అలెక్స్ డి. ఆంటిగోనస్

**43. మౌర్యుల కాలంలో చెత్తపన్నుని చెల్లించినది**
ఎ. కార్మికులు బి. కృషీవలులు
సి. వర్తకులు డి. గ్రామాలు

**44. అశోకుడి కాలంలో బరాబర్ గుహల నుండి లబ్ది పొందిన వర్గం?**
ఎ. బౌద్ధులు బి. అజీవకులు
సి. శ్వేతాంబరులు డి. దిగంబరులు

**45. వాస్తవికంగా గమనిస్తే అశోకుడు దేశవిదేశాలకి ప్రచారం చేసినది?**
ఎ. బౌద్ధం బి. ధర్మం
సి. బౌద్ధధర్మం డి. ధమ్మ

**జవాబులు :**
1)ఎ, 2)బి, 3)ఎ, 4)బి, 5)బి, 6)బి, 7)డి, 8)బి, 9)బి, 10)బి, 11)బి, 12)ఎ, 13)ఎ, 14)ఎ, 15)సి, 16)సి, 17)సి, 18)ఎ, 19)ఎ, 20)సి, 21)డి, 22)డి, 23)ఎ, 24)బి, 25)డి, 26)సి, 27)డి, 28)డి, 29)డి, 30)బి. 31)ఎ, 32)ఎ, 33)బి, 34)డి, 35)బి, 36)డి, 37)బి, 38)డి, 39)డి, 40)సి, 41)ఎ, 42)బి, 43)డి, 44)బి, 45)డి



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# ఎస్సై అభ్యర్థుల ఎంపికలో నిరుద్యోగ యువతతో ఆటలాడుకుంటున్న జగన్ సర్కార్



నాదెండ్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ఎస్సై అభ్యర్థుల నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న దేహదారుఢ్య పోటీ పరీక్ష లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిబంధనలు తుంగలో తొక్కుతూ నిరుద్యోగ యువతతో ఆటలాడుకుంటున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని ఆరోపించారు ..శుక్రవారం మధ్యాహ్నం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల మంది దేహదారుఢ్య పరీక్షలకు హాజరైతే 2019 ఎత్తు కొలిచినప్పుడు అర్హత పొందిన అభ్యర్థులు 2023లో ఎత్తు తగ్గారని సుమారు ఐదు వేల మందిని అధికారులు తిరస్కరించారని పేర్కొన్నారు. గతంలో ఎత్తు విషయంలో అర్హత పొందిన వారు ఈ సంవత్సరంలో ఎలా తగ్గుతారు, అర్హత లేకుండా పోతారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది అభ్యర్థులు రాష్ట్ర గౌరవ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. బాధితుల తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారని చెప్పారు. డిజిటల్ ఎలక్ట్రానిక్ యంత్రం ద్వారా ఎత్తుకొలిచే విషయం నోటిఫికేషన్లో ఏ మాత్రం చెప్పకుండా ఇప్పుడు ఆ యంత్రంతో కొలుస్తూ వేలాది మంది అభ్యర్థులను తిరస్కరిస్తున్నారని కోర్టులో వాదనలు వినిపించారని పేర్కొన్నారు. వేలాది మంది నిరుద్యోగ యువత ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉన్న ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాల వల్ల యువత ఇబ్బంది పడకుండా చూడాలని శ్రవణ్ కుమార్ కోర్టును అభ్యర్థించినట్లుగా ఆయన పేర్కొన్నారు, శనివారం మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని కోర్టులో తీర్పు వచ్చే వరకు తాత్కాలికంగా వాయిదా వేయాలని బాధితుల తరపున కోర్టును అభ్యర్థించామని ఆయన చెప్పారు. ఒకపక్క ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించకపోగా ఇచ్చిన నోటిఫికేషన్లలో కోత విధిస్తుండడంతో వేల మంది నిరుద్యోగులు అన్యాయమై పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత, ప్రజలు ఒక్కసారి ఆలోచించండి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది ఎవరో అని చెప్పారు. ఇప్పటికైనా మేల్కొని ఉచితాలు., రాయితీలకు మోసపోకుండా భావి భారత పౌరుల భవిష్యత్ ను రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఏఐవైఎఫ్ ఇచ్చే పిలుపునందుకొని జరిగే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు

# లోకేశ్.. అమిత్ షాను కలిస్తే వైకాపాకు ఎందుకు భయం?: ప్రత్తిపాటి

**అరాచకం పోవాలి.. చంద్రన్న రావాలి: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, మన్నవ సుబ్బారావు**



నాదెండ్ల, మేజర్ న్యూస్ : బాబుతో నేను ఉన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాదెండ్ల మండలం కనపరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మనవ సుబ్బారావు లు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొని మాట్లాడుతూ .నారా లోకేశ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిస్తే వైకాపాకు ఎందుకు భయం పట్టుకుందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై దృష్టి మళ్లించేందుకే జగన్ మళ్లీ విశాఖ రాజధాని డ్రామాను తెరపైకి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అమరావతే ఏకైక రాజధాని అని హైకోర్టు ఇచ్చిన విస్పష్ట తీర్పుని కూడా అపహాస్యం చేసేలా జగన్ ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై ఈ చర్యలన్నీ కోర్టుధిక్కరణ కిందకే వస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నాదెండ్ల మండలం కనపర్రులో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తదితర నాయకులతో కలిసి ప్రత్తిపాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టు, కక్ష సాధింపు చర్యల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అరాచక పాలన పోవాలి.. చంద్రన్న పాలన రావాలంటూ నినాదాలు చేశారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి, మన్నవ సుబ్బారావు మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ అక్రమమని, ఆయనకు న్యాయం జరిగే వరకు ప్రజలు అండగా నిలవాలని ప్రత్తిపాటి కోరారు. ప్రతి గ్రామంలో చంద్రబాబుపై సానుభూతి పెరిగి తెదేపాకు ఆదరణ పెరిగిందన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధి తలకిందులైందని ప్రత్తిపాటి ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ అనుకోకుండా జరిగిందేనని.. ఊహాగానాలు, వాస్తవాలు ఎప్పుడు వేరుగానే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ముఖ్య రాజకీయ నాయకుల్ని అందర్నీ లోకేశ్ కలుస్తునే ఉన్నారని.. అందులో భాగంగానే అమిత్ షా ఆహ్వానం మేరకే బుధవారం రాత్రి భేటీ జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కీలక భేటీలో లోకేశ్ జగన్ అరాచకాలపై కేంద్రహోంమంత్రికి అన్నీ వివరించారని... అంతకు మించి రాజకీయాలు, పొత్తులు వంటి అంశాలు ఏవీ చర్చకు రాలేదన్నారు. జాతీయసాయిలో ఎన్డీఏ, ఇండియా రెండు కూటములకు తెలుగుదేశం సమదూరం పాటిస్తుందని స్పష్టం చేశారు. అరాచక పాలన సాగిస్తున్న వైకాపా పాలనకు చరమగీతం పాడాలని మన్నవ సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెళ్ళా సుబ్బారావు గారు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు, క్లస్టర్ ఇంచార్జ్ మల్లవరపు జయప్రసాద్ గారు, గ్రామ అధ్యక్షులు అంతయ్య గారు మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 నుంచి శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక ఆర్.అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 15 నుండి 23 తేదీ వరకు 102వ దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ అమ్మవారి పాదసేవ సభ్యులు తాడికొండ లీలా వెంకట వీరాంజనేయులు (టి.ఎల్.వి), నేరెళ్ల వెంకట హరి ప్రసాదరావు తెలిపారు.శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు పాద సేవ సభ్యులతో కలిపి మాట్లాడారు.తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునే వీలుగా క్యూ లైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు.నవరాత్రుల్లో చిన్న పిల్లలు, వయో వృద్ధులకు అమ్మ వారి దర్శనంలో ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక సమయాన్ని కేటాయించినట్లు తెలిపారు.అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ రకాల అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.15 తారీఖు ఆదివారం శ్రీ బాలా త్రిపురసుందరి దేవి అలంకారం,16న సోమవారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం,17న మంగళవారం శ్రీచండీ దేవి అలంకారం,18 న బుధవారం శ్రీ పుష్పశయాలంకారం,19న గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం, 20న శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం,21న శనివారం శ్రీకాళికాదేవి అలంకారం,22న ఆదివారం శ్రీమహిషాసుర మర్దిని అలంకారం,23వ తేదీన సోమవారం విజయదశమి రోజున అమ్మవారి విశ్వరూప దర్శనం ఉంటుందని తెలిపారు. దసరా రోజు సాయంత్రం భారీ గ్రామోత్సవం వివిధ రాష్ట్రముల నుండి విచ్చేసిన కళాకారులచే బాణాసంచ కాల్పులతో తిరువీధుల ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆలయ పూర్వ చైర్మన్లను సత్కరించనున్నట్లు తెలిపారు.శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ102 వ దేవీ నవరాత్రులను ఆర్యవైశ్యుల 102 గోత్రాలవారు ఉత్సవ నిర్వహణలో అమ్మవారి పాదసేవలో భాగస్వామ్యం అవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సమావేశంలో గుడిపాటి భాస్కర్,కోట శేషగిరి, మద్దాళి సుధాకర్,పానుగంటి పావని,జవ్వాది జ్యోతి, పలువురు పాద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎన్ యు ఫలితాల్లో..వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం



నరసరావుపేట మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు బిఎస్సీ విభాగంలో పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు, ఎస్ దివ్య 900 మార్కులకు గాను 858 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు, సిహెచ్ భవాని 785 మార్కులతో, పావని ఎనిమిది వందల యాభై మార్కులతో, బి.లక్ష్మీ ప్రసన్న 847 మార్కులు, పి.లక్ష్మీ కుమారి 840 మార్కులు సాధించినట్లు తెలిపారు, బీకాం విభాగంలో వి. తిరుపతమ్మ ఎనిమిది వందల మార్కులకు గాను 702 ,వి.నవ్య 693మార్కులు, బి.లావణ్య 677 మార్కులు, డి రమ్య 677మార్కులు, టి.నీరజ 677 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు, ఎంపిసి విభాగంలో ఎం శ్రావణి 900 మార్కులకు గాను 853, భాగ్యలక్ష్మి 813, బి నీరజ 803 మార్కులు సాధించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కాలేజీ విద్యార్థులు 90% పైగా పాస్ పర్సంటేజ్ తో పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు, మ్యాథమెటిక్స్ , ఫిజిక్స్, స్టాటస్టిక్స్‌లలో 100కు 100 మార్కులు సాధించారని పేర్కొన్నారు, ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికలకు ఈవీఎంలు, వీవీప్యాట్ లను సిద్ధం చేసేందుకు ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించే బెల్ ఇంజనీర్లకు సహాయంగా నియమించిన ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ఈవీఎంలు, వీవీప్యాట్ లకు ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్సీ) కి విధులు కేటాయించిన ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని ఈవీఎంలు, వీవీప్యాట్ లకు అక్టోబరు 16వ తేదీ నుంచి రెవెన్యూ కళ్యాణ మండపంలో బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఇంజనీర్లు ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ డే తరువాత ఎఫ్ఎల్సీ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, కేంద్ర , రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ కాస్ట్ ద్వారా చెకింగ్ ను నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. బెల్ కంపెనీ ఇంజనీర్లకు సహాయంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులకు విధులు కేటాయించటం జరిగిందని, వారికి కేటాయించిన విధులు నిర్దేశించిన ఎస్ఓపీ ప్రకారం నిర్వహించాలన్నారు. ఎఫ్ఎల్సీ పకడ్బందీగా నిర్వహించటానికి పూర్తి స్థాయిలో పటిష్ట ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగులు అత్యంత జాగ్రత్తగా వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి ఎఫ్ఎల్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఈవీఎంలు, వీవీప్యాట్ లకు ఫస్ట్ లెవల్ చెకింగ్ లో భాగంగా నిర్వహించే విజువల్, టెక్నికల్, ఫంక్షనల్ తనిఖీలు నిర్వహించే విధానంను వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, ఎఫ్ఎల్సీ ప్రత్యేక అధికారి ఉపాధి అధికారి రఘు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ కె స్వాతి, ఏఈఆర్వోలైన తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎలక్షన్ డీటీలు, ఎఫ్ఎల్సీకి విధులు కేటాయించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# బంగారుతల్లి ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారుల అతిఉత్సాహం



కారంపూడి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన బంగారుతల్లి ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల స్పెషల్ ఆఫీసర్ పల్నాడు జిల్లా డోమా పి.డి జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, గ్రామసర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్, పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు అతిఉత్సాహం చూపారు. అధికారులేమో నీడలో ఉండి ఉపన్యాసాలు ఇస్తూ బంగారుతల్లులైన ఆడపిల్లలను కటిక నెలపైన మండుతున్న ఎండలో కూర్చోపెట్టి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన కార్యక్రమం కావడంతో బంగారు తల్లి పథకం గురించి విద్యార్థినిలకు వివరించవలసిన ఆవశ్యకత అధికారుల పై ఎంతైనా ఉంది. అసలే ఒక వైపు ఉక్కపోత మరో వైపు ఎండ తీవ్రత ఉన్నప్పటికీ కనీసం నీడ కోసం టెంటును కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనంగా చెప్పవచ్చు. మరోవైపు విద్యార్థినిల కోసం కింద కూర్చున్న విద్యార్థినిలకు కనీసం వారికీ మట్టి అంతకుండా కనీసం పట్టలు కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. బంగారుతల్లి ముఖ్యఉద్దేశం పాఠశాలలో చదివే విద్యార్థినిలకు ఇమ్యూనిటి పవర్ పెంచే విధంగా చేపట్టవలసిన పనుల గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమమే బంగారుతల్లి కార్యక్రమం స్వయంగా కారంపూడి మండల స్పెషల్ ఆఫీసర్ సభలోనే మండుటెండలో కటిక నేల పైన విద్యార్థిలను కూర్చోపెట్టి ఉపన్యాసాలు ఇస్తే విద్యార్థినిలకు ఇమ్యూనిటీ పవర్ తగ్గుతుంది కానీ పెరగదు అన్నా విషయం అధికారులకు అర్థం కదా అని తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## బాబు ప్రాణాలకు హాని ఉంది




గుంటూరు, మేజర్ న్యూస్ : చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బృందావన్ గార్డెన్స్ కూడలిలో చంద్రబాబు కి మెరుగయిన చికిత్స అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ.... ఉద్దేశపూర్వకంగా హాని తలపెడుతున్నారన్నారు. ఆయనకు సరైన భద్రత లేదు . చంద్రబాబు రిస్క్‌లో ఉన్నారు. చంద్రబాబు డీహైడ్రేషన్, బరువు తగ్గారు, ఇన్‌ఫెక్షన్, అలర్జీతో బాధపడుతున్నారు. దోమల బెడదతో పాటుగా కలుషితమైన నీటిని జైల్లో అందిస్తున్నారు. అలాగే ఆయనకు సరైన వైద్యం కూడా అందడం లేదు. ఏపీ ప్రభుత్వం ఆయనకు స్టెరాయిడ్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అధికార యంత్రాంగం, ప్రభుత్వ డాక్టర్లు ఏదో దాచేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబుకు అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వ విఫలం. ఇప్పటికే చంద్రబాబు 5 కిలోల బరువు తగ్గారు. ఇంకా బరువు తగ్గితే కిడ్నీలపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. జైల్లో చంద్రబాబు పరిస్థితి చూసి ప్రజలు చాలా ఆవేదనకు గురయ్యారు. గతంలో లాలూ ప్రసాద్ యాదవ్ జైల్లో అనారోగ్యంతో ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. చంద్రబాబు ముద్దాయి అన్న పదం వాడారు. డిప్యూటీ సూపరింటెండెంట్ తన సొంతంగా లేఖ రాసి బయటకు వదిలారు. డాక్టర్లు పరీక్షలు చేసిన రిపోర్టులు ఎక్కుడున్నాయని.. డాక్టర్ రిలీజ్ చేసిన మెడికల్ రిపోర్టు బయటపెట్టాలి. చంద్రబాబు జాతీయ స్థాయి నేత, కాబట్టి చంద్రబాబుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో గంటా మౌలిక,ఈరంటి వరప్రసాద్,ఉప్పుటూరి పేరయ్య, వడ్లమూడి వెంకటేశ్వరావు,అబ్దుల్ రహీం,నాగూర్,కారంగి అనిల్ కుమార్,మన్నవ వంశి,చంద్రగిరి బాబు,కరీమున్నీసా,గుడిపాటి రమేష్,పేరం అనిత, ములక సత్యవాణి రెడ్డి,గట్టి శ్రీనివాస్,పొదిలి వాసు,మూల్పూరి పేరయ్య,లంకా ఉదయ్,కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధిలో సరికొత్త ఒరబడి



నకరికల్లు, మేజర్ న్యూస్: సంక్షేమ అభివృద్ధిలో సరికొత్త ఒరవడితో పారదర్శకంగా పథకాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చేజర్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కర పత్రాన్ని ఆయన లబ్దారులకు అందించారు. గత నాలుగేళ్లుగా అందిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మా... అమ్మ ఒడి అందిందా.? చేయూత నగదు మీ ఖాతాలో జమ అవుతుందా? ఆసరా వస్తుందా..? ఈ ప్రభుత్వంలో మీకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ లబ్ధి అందిందని మీరు నమ్మితే ముఖ్యమంత్రికి అండగా నిలవాలని ఆయన కోరారు. వాలంటీర్ల పనితీరుపై అడిగి తెలుసుకుంటున్నారు. మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు సాహసించని రీతిలో సంక్షేమ, పరిపాలన సంస్కరణలను అందించిన ఘనత సీఎం కు దక్కుతుందన్నారు. నియోజకవర్గ ,మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు గృహ సారథులు, వాలంటీర్లు, పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి ,పక్కాల సూరిబాబు, జెసిఎస్ ఇంచార్జ్ మేడం ప్రవీణ్ రెడ్డి , సర్పంచ్ బొడ్లపాటి కృష్ణ కుమారి, ఎంపిటిసి బొడ్లపాటి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు బొడ్లపాటి భాస్కరరెడ్డి,ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, పసుపులేటి సాంబశివరావు, పలు శాఖల అధికారులు, సచివాల కన్వీనర్లు సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు కార్యకర్తలు తదితరులున్నారు

# జగన్ కుట్రల నుంచి చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలి: ప్రత్తిపాటి

## చంద్రబాబు భద్రతపై గవర్నర్, కేంద్రం జోక్యం చేసుకోవాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : సీఎం జగన్ కుట్రల నుంచి చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలని.. ఆయన భద్రతపై తక్షణమే గవర్నర్, కేంద్రం జోక్యం చేసుకోవాలని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రాణాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు భద్రతపై మొదట్నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నామని, భద్రత అంటే భౌతికపరమైన రక్షణ ఒక్కటే కాదని, ఆరోగ్యం విషయంలో కూడా మాకు మొదట్నుంచీ అభ్యంతరాలు, ఆందోళనలు ఉన్నాయన్నారు. 3 దఫాలు సీఎంగా పనిచేసిన వ్యక్తి, దేశంలోని అతికొద్దిమంది వీఐపీల్లో ఒకరైన చంద్రబాబు పట్ల ఇలాగేనా ప్రవర్తించేదని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. కనీసం ఆయన వయసుకు, ఆరోగ్యానికి కూడా గౌరవం ఇవ్వకుండా ఆయన కనీస హక్కులను గౌరవించకుండా చంద్రబాబు ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలను చూస్తే మనం ఉన్నది ప్రజాస్వామ్య వ్యవస్థలోనా... తాలబన్ల చెరలోనా అనే ఆందోళన కలిగిస్తోందన్నారు. చిలకలూరిపేటలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. జైల్లో చంద్రబాబుకి మేం ఏం రాజబోగాలు అడగట్లేదని.. ఆహారం, మంచి వాతావరణం, భద్రత, ఆరోగ్యగర వాతావరణం, కనీస వసతులు కల్పించాలని కోరుతున్నా ఇవి కూడా అందించట్లేదని, కనీసం స్నానానికి వేడినీళు కూడా ఇవ్వకుండా ఆయన్ను వేధిస్తున్నారని మండిపడ్డారు. తక్షణం చంద్రబాబు వ్యక్తిగత వైద్య బృందాన్ని ఆయన వద్దకు అనుమతించాలని.. ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అసలు ఈ భయాలతోనే మొదట మేం ఆయనకు హౌస్ కస్టడీకి అనుమతించాలని కోరామని.. అప్పుడేమే ఇంటికంటే జైలే సురక్షితం అన్నారని.. ఇప్పుడు ఆయన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రత్తిపాటి ఆక్షేపించారు.

# చంద్రబాబుపై భారీ కుట్ర జరుగుతోంది : మన్నవ మోహనకృష్ణ




గుంటూరు, మేజర్ న్యూస్ : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై భారీ కుట్ర జరుగుతోందనే అనుమానం కలుగుతోందని, చంద్రబాబు ఆరోగ్యంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. స్కిన్ ఎలర్జీ డిహైడ్రేషన్‌తో బాధపడుతుంటే జగన్ సర్కార్ కనీసం పట్టించుకోవడం లేదని, చంద్రబాబు అనారోగ్యంపై వైసీపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడుతూ వెటకారం చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు? ఈ మేరకు గుంటూరులో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు ఆరోగ్యం గురించి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ అధికారి ఇచ్చిన నివేదిక?దారుణంగా ఉందని, ఏ రిపోర్టులు చూసి ఆరోగ్యం బాగుందని బులిటెన్ బయటకు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు అలర్జీ వచ్చిందని, చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండీ ప్రభుత్వం అధికారులు తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని సరైన చికిత్స అందించకుండా కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వయసు రీత్యా ఆరోగ్య రీత్యా చర్మ సంబంధ రీత్యా తీసుకోవల్సిన జాగ్రత్తలు??సదుపాయాలు ఉద్దేశ పూర్వకంగా జైలులో అందనివ్వడం లేదని ఆరోపించారు. దీర్ఘకాలంగా ఆయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారని.. అది పట్టించుకోని ఫలితంగా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇప్పటికి కూడా ఆయనకు సరైన వైద్య చికిత్సలు అందించకుండా జైలులోనే ఉంచారన్నారు. అధిక ఉష్ణోగ్రత??వాతావరణంలోని తేమ శాతం వంటి వాటితో డీహైడ్రేషన్‌కు గురై 5 కేజీల బరువు తగ్గడం ప్రమాదకరమని మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదకమని వైద్యులు చెబుతున్నారని, జైలులో నీటి ట్యాంకులు శుభ్రం చేయకుండా శరీరానికి పడని బోర్ వాటర్ ఇస్తూ??నాసిరకం నీటి కూలర్ పెటి దోమల నుంచి రక్షణ లేకుండా చేసి చంద్రబాబును ఇబ్బందులకు గురి చేస్తున్నారని మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబు ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే జగన్ ప్రభుత్వం అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# పత్తిపాడు నియోజక వర్గంలో వైసీపీ తరపున పోటీ చేస్తా



గుంటూరు మేజర్ న్యూస్ : పత్తిపాడు నియోజక వర్గంలో వైసీపీ తరపున పోటీ చేస్తానని మాజీ హెూం మంత్రి సు చరిత అన్నారు పత్తిపాడు నియోజక వర్గ ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్ లను తన నివాసంలో పంపిణీ చేస్తూ వ్యాఖ్యలు చేశారు.నియోజక వర్గంలో జరుగుతున్న పుకార్లు షికార్లు చేస్తున్న కారణంగా వాటికి సు చరిత ఫుల్ స్టాప్ పెట్టారు.26నుంచి బస్సు యాత్ర చేపడుతున్నా మని చెప్పారు..బస్సు యాత్ర ద్వారా ప్రజల కు చేరువగా ఉంటామని అన్నారు.రాష్ట్రంలో 175నియోజక వర్గాల్లో వైసీపీ విజయకేతనం ఎగురవేసే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా రానున్న ఎన్నికల్లో విజయం తథ్యం అని ధీమా వ్యక్తంచేశారు..ప్రతి పక్షాలు ప్రజలు తరపున ఉండాలి కాని ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ కాలం వెళ్ళ దిస్తున్నరని ఎద్దేవా చేశారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి బల హిన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు అని గుర్తు చేశారు.